ప్రతి వారికీ మంచివి!
లిలీ
బార్లీ బిస్కట్లు
ఎవ్ బిస్కట్ కంపెనీ
బొబుల్డ్, కలకత్తా 4.
బిలియర్డ్ సమాసంగి కాంట్రాక్టర్ సా.నం. 958
పా.నం. 350

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 341

కనిరాజోయన్, యన్, సేన్ & కంపెనీ,
కలకత్తానందేశయారుచేయబడిన ప్రశస్తమైన
పంచతిక్తకషాయ
మలేరియామొదలగు విషజ్వరములకు బ్రహ్మాండమైనఔషధము
కనిరాజోయన్, యన్, సేన్ & కంపెనీ, కలకత్తా
ఆక్షిట్రేడ్ సిండికేట్
పి.బి.నం.116
విజయవాడ-1.

విజయవాడ, శనివారం 19-3-1966 THE ANDHRA PATRIKA MORNING * * * 6 పుటలు : 10 పైసలు

భాషాప్రాతిపదికపై పంజాబీ, హర్యానా రాష్ట్రాలుగా పంజాబ్ విభజన

కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటరీ సంఘం సిఫార్సు: గిరిజన ప్రాంతాలు హిమాచల్ ప్రదేశ్ లో విలీనం

న్యూఢిల్లీ, మార్చి 18 :

ప్రస్తుత పంజాబ్ రాష్ట్రాన్ని భాషా ప్రాతిపదికపై పునర్వ్యవస్థీకరించాలని పంజాబీ సుబాపై పార్లమెంటరీ సంఘం సిఫార్సు చేసింది.

హిమాచలప్రదేశ్ కు అని ఉన్న పంజాబ్‌లోని హిందీ ప్రాంతమైన కొండ ప్రాంతాన్ని హిమాచల ప్రదేశ్ లో కలపాలనీ, ఇతర హిందీ భాషా ప్రాంతాలను ప్రత్యేకించి హర్యానా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనీ కూడా యీ సంఘం సిఫార్సు చేసింది

ఈ సంఘం నివేదికను నేడు పార్లమెంటు ఉభయ సభలకు సమర్పించారు.

పంజాబ్ ప్రాంతీయసంఘానికి సం. లంఘించి 1957 లో జారీ చేసిన ఉత్తర్వు మొదటి షెడ్యూల్‌లో పేర్కొన్న పంజాబీ ప్రాంతంతో పంజాబ్‌రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని యీ సంఘం సూచించింది.

దీనిసంఘ నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయీ ప్రత్యేక నివేదనపత్రంలో పంజాబ్‌ను సమర్థవంతమైన రాష్ట్రంగా కలిగించాలన్న సిఫార్సును వ్యతిరేకించారు. అన్నివర్గాల ప్రజల అభిప్రాయాలను తీసికొని, వారిలో ఐకమత్యాన్ని సాధించడానికి కృషిచేయడంద్వారా పంజాబ్‌సమస్యపై సహకార వాతావరణాన్ని కనుగొనేందుకు ప్రయత్నించాలని ఆయన కోరారు. పార్లమెంటరీసంఘం యీ పని చేయడానికి అసలు ప్రయత్నించకపోయినందుకు ఆయన వివారం వ్యక్తం చేశారు.

1957 లో ప్రాంతీయ సంఘానికి సంబంధించి జారీచేసిన ఉత్తర్వులోని మొదటి షెడ్యూల్‌లోపేర్కొన్న పంజాబ్ ప్రాంతంలో యీ దిగువ జిల్లాలు ఉన్నాయి. గుర్‌దాస్‌పూర్, అమృత్‌సర్, భటిండా, జలంధర్, హోషియార్‌పూర్, ఫిరోజ్‌పూరీ, లూధియానా, కపుర్తలా, పాటియాలా. దీనిలో అంబాలాజిల్లాలోని రూపార్, మోలిండా, పంజిఖర్ అసెంబ్లీ నియోజకవర్గాలు, బింద్, నర్వానా తహసీల్లు మినహా సంగ్‌పూర్‌జిల్లా కూడా ఉన్నాయి.

రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలను పంజాబ్‌లోని హర్యానా ప్రాంతంతోకలిపి విశాల హర్యానా ప్రాంత్‌ను ఏర్పాటు చేయాలని తమముందు వచ్చిన ఒక సూచనపై పార్లమెంటరీసంఘం ఏ విధమైన అభిప్రాయాన్ని వెల్లడించలేదు. ఈ విషయాలను పరిశీలించే అధికారం తమకు లేదని యీ సంఘం తెలిపింది.

హర్యానాప్రాంతాన్ని ఇదివరలో ఢిల్లీ రాష్ట్రంనుంచి వేరుచేసినందున, ఆ ప్రాంతాన్ని తిరిగి ఢిల్లీలో కలపాలని యీ సంఘం ముందు ఒక సూచన వచ్చింది.

ఈ విషయంపై కూడా పార్లమెంటరీ సంఘం నిర్ణయాన్ని సిఫార్సుగా చేయలేదు.

న్యూఢిల్లీ పురపాలక సంఘం ప్రాంతాన్ని కేంద్రప్రభుత్వ పరిపాలనక్రింద ఉంచుకొని, ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతాలను హర్యానాప్రాంతంలో విలీనంచేసే విలీనం గురించి ముందుగా పరిశీలించే విషయాన్ని యీ సంఘం ప్రభుత్వానికే వదలివేసింది.

రాజస్థాన్ ప్రాంతాలను కొత్తపంజాబ్ రాష్ట్రానికిగాని, హర్యానా రాష్ట్రానికిగాని కలిపే విషయాన్ని కూడా యీ సంఘం పరిశీలించలేదు. ఈ విషయాన్ని పరిశీలించే అధికారం తమకు లేదని ఈ సంఘం తెలియజేసింది.

సహకార ధృక్పథంతో తాము చేసిన యీ సూచనను దేశంలోని —ముఖ్యంగా పంజాబ్‌లోని— వివిధ రాజకీయపక్షాలు, ఇతరవర్గాలు ఆమోదించి, పంజాబ్ రాష్ట్రంలోని ప్రజల శ్రేయస్సుకు, సమైక్యతకు కృషిచేయగలరని తాము ఆశిస్తున్నామని యీ సంఘం తన నివేదికను ముగించింది.

ఈ సంఘంలో 23 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారు. ఈ సంఘానికి లోక్‌సభ సభాపతి శ్రీ హుకుంసింగ్ అధ్యక్షులు.

—:o:—

గోవాలో యిప్పట్లో ఎన్నికలులేవు

శ్రీ హాథీ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18 : గోవా, డయ్యూ, డమన్‌లలో త్వరలో ఎన్నికలు జరుపాలని ప్రజలు విన్నవించిందా అని రాజ్యసభలో శ్రీ భారియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆ రాష్ట్రాలకు నిర్ణయమేదీ జరుగలేదని దేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ హాథీ సమాధానం చెప్పారు.

—:o:—

రైలుపెట్టెలకు నిప్పు పెట్టాలని ప్రయత్నం

కలకత్తా, మార్చి 18 : అగ్నేయరైల్వేలోని ఖర్గపూర్—హౌరా సెక్షన్‌లోవున్న కుకేశ్వర్, ఉలుబెరియా, బిల్‌పిన్, బెంగాయిల్ స్టేషన్ మధ్యన రైలుపెట్టెలకు నిప్పుపెట్టడానికి ప్రయత్నాలు జరిగాయి.

రైలుఖర్చులపై అడ్డంకులను పెట్టినందువల్ల ఆబాదా, నాల్వార్‌ల మధ్య రైళ్లు రాకపోకలు నిలిచిపోయాయని, రైల్వే అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

నందాతో చర్చలకై జనసంఘ్ అధ్యక్షునికి ఆహ్వానం

అమృత్‌సర్, మార్చి 18 : పంజాబీ సుబా సమస్యపై నేడు ఢిల్లీలో జరిగే సంభాషణలో పాల్గొనవలసిందిగా శ్రీ జనసంఘం అధ్యక్షుడు శ్రీ బల్దేవ్ ప్రకాశ్‌కు దేశ వ్యవహారాలమంత్రి శ్రీ నందా నుండి టెలిగ్రాం అందింది.

జనసంఘం వర్గాలు చెబుతూన్న దానిని బట్టి యీ చర్చలోపాల్గొనడానికి శ్రీయుతులు శ్రీ చందర్, కృష్ణలాల్ జనసంఘం అధ్యక్షుని వెంట వెళ్లగలరని తెలుస్తున్నది.

యజ్ఞదత్ శర్మకు ప్రధాని విజ్ఞప్తి

నిరాహార దీక్ష విరమించి పరిస్థితిని తగ్గించగలదని సందేశం

న్యూఢిల్లీ, మార్చి 18 :

తాము కొనసాగిస్తున్న నిరాహారదీక్ష విరమించమని కోరుతూ జనసంఘ నాయకుడు శ్రీ యజ్ఞదత్ శర్మకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఒక సందేశం పంపారు.

ప్రస్తుతం నెలకొనిఉన్న ఉద్రిక్త పూరిత వాతావరణాన్ని చక్కబరచడానికి యిది అవసరమని ఆమె తమ సందేశంలో అన్నారు.

నందా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18 : తన నిరాహారదీక్షను విరమించడం ద్వారా శ్రీ యజ్ఞదత్ శర్మ పంజాబ్‌లో శాంతిభద్రతల పరిస్థితిని తగ్గించడానికి తోడ్పడగలరని ప్రధాని ఆశిస్తున్నట్లు ఆ వ్యవహారాల మంత్రి శ్రీ నందా పత్రికా ప్రతినిధులతో అన్నారు.

పంజాబులోని పరిస్థితిపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో 45 నిముషాలు చర్చించిన తరువాత శ్రీ నందా యీ ప్రకటన చేశారు. శుక్రవారం శ్రీ శర్మ చేస్తున్న నిరాహారదీక్ష విషయంకూడా వీరు చర్చించారు.

ఈ చర్చల సమయంలో రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, కార్యదర్శి శ్రీ ధర్మవీర్, ప్రధాని కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, దేశవ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్, ప్రధానమంత్రి ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రేలు హాజరయ్యారు.

పంజాబులో అల్లర్లు

ఇప్పటి వరకు 14 మంది మృతి

అంబాలా, మార్చి 18 : హరియానా పౌర సమస్యలమంత్రిత్వశాఖలో నేటి ఉదయం 20 సంవత్సరాల వ్యక్తి మరణించడంతో పంజాబీసుబా వ్యతిరేక అల్లరులలో మరణించినవారి సంఖ్య 14కు పెరిగింది. నిన్న సాయంత్రం జరిగిన పోలీసుకాల్పులలో ఈ వ్యక్తి గాయపడ్డాడు.

ఇండోనేసియా ఆధిపత్యం పూర్తిగా సుహార్తో కైవసం

సుబాండ్రియో ప్రభృత మంత్రుల నిర్బంధం

సింగపూర్; మార్చి 18 : ఇండోనేసియాలో పూర్తి ఆధిపత్యాన్ని సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ సుహార్తో చేజిక్కించుకున్నట్టు దౌత్య వర్గాలవారు నేడిక్కడ తెలియజేశారు

లెఫ్టినెంట్ జనరల్‌సుహార్తో ఒక ప్రకటన చేస్తూ, డాక్టర్ సుబాండ్రియో సహా ఆరుగురు మంత్రులను అరెస్టుచేయడమే కాకుండా వారి భద్రతకోసమే నిర్బంధించి వుంచినట్టు పేర్కొన్నారని జకార్తా రేడియో తెలిపింది.

దేశంలోని కొన్నివర్గాలు మితిమీరి అవలంబిస్తున్న వైఖరిపట్ల తీవ్ర తీసుకున్నట్టు ఆయన వెల్లడించారు.

అధ్యక్షుడు సుకర్నో తరఫున ఈ ప్రకటన చేయబడినట్టు జకార్తా రేడియో తెలిపింది.

అంతకుముందు జకార్తా రేడియోద్వారా జనరల్ సుహార్తో మరొక ప్రకటన చేస్తూ, ఇండోనేసియా భద్రతకు, అధ్యక్షుడు సుకర్నో అధికారానికి భంగం కలిగించే కొన్ని వదంతులు అరికట్టేందుకు గట్టిచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

విశాఖలోనే త్వరలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన

కేంద్రం సుముఖంగా వున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన: 15 రోజుల్లోగా నిర్ణయం

("ఆంధ్రపత్రిక" పత్రికి) హైదరాబాద్ మార్చి 18 :

అయిదవ ఉక్కు కర్మాగారం విశాఖపట్నంలోనే నెలకొల్పబడగలదని తాను ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యివాళ శాసనసభలో శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి తెలియజేశారు.

ఈ కర్మాగారం స్థాపన వ్యవహారం కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని, స్థలం నిర్ణయం వచ్చే రెండు వారాలలో జరుగగలదని భావిస్తున్నట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతోను, ఉక్కుశాఖమంత్రి శ్రీ టి.ఎన్. సింగ్‌తోను జరిపిన సంప్రదింపులవల్ల, అయిదవ ఉక్కు కర్మాగారం విశాఖపట్నంలోనే నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం సుముఖంగా ఉందనే భావం తనకు కలిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉక్కు కర్మాగారం నెలకొల్పే విషయం ప్రకటించడంలో కేంద్రం జాప్యం చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు తీవ్రాందోళన చెందుతున్నారని, తాను ప్రధానమంత్రికి వివరించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

రాష్ట్ర ఎన్.జి.ఒ కోర్కెల గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి ఎన్.జి.ఒ కోర్కెలు తీర్చడానికి అయ్యే ఖర్చుకు కేంద్రం చేయవలసిన సహాయం గురించి తాను ప్రధానమంత్రితో చర్చించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సచిన్ చౌధురి పార్లమెంటులో హామీనిచ్చి ఉన్నందున ఆయనను తాను కలుసుకోలేకపోయానని ముఖ్యమంత్రి చెప్పారు.

శాసనసభ సమావేశాలు జరుగుతుండగా సభ వెలుపల మంత్రులు ప్రకటనలు చేయడం సక్రమంగా లేదని అంతకుముందు శ్రీ ఎంకా సత్యనారాయణ అధిక్షేపణ లేవనెత్తారు. ఉక్కు కర్మాగారం స్థాపన, ఎన్.జి.ఒ.ల సమస్య గురించి ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధాన మంత్రితో జరిపిన చర్చలను గురించి ముఖ్యమంత్రి నిన్న పత్రికాప్రతినిధులతో చెప్పిన విషయాన్ని గురించి శ్రీ సత్యనారాయణ ప్రస్తావించారు.

సభ వెలుపల ప్రభుత్వ విధానాలు ఏమీ తాను వెల్లడి చేయలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

అధ్యక్షస్థానంలో ఉన్న ఉపసభాపతి శ్రీ వానుదేవ్‌కృష్ణజీనాయక్ శ్రీ ఎంకా సత్యనారాయణ అధిక్షేపణను త్రోసిపుచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటనలో విధానాల నిర్ణయాలు ఇమిడిలేవని ఉపసభాపతి పేర్కొన్నారు.

—:o:—

శాసనసభలో కోరం

ఉపసభాపతి హెచ్చరిక

("ఆంధ్రపత్రిక" పత్రికి)

హైదరాబాద్, మార్చి 18 : 1967లో ఎన్నికలు రానున్నవని పదిన్నర గంటలకే సభలో కోరం లేకపోతే ప్రజలు ఏమనుకుంటారో గ్రహించి ప్రవర్తించాలని ఉపసభాపతి శ్రీ వానుదేవకృష్ణజీనాయక్ ఇవాళ శాసనసభలో సభ్యులను హెచ్చరించారు.

శ్రీ టి.కె.ఎల్. శర్మ అంబేపురం రవాణా శాఖ వ్యవహారాలను ప్రస్తావించాలని కోరారు. తర్వాత శ్రీ పి. నరసారెడ్డి ప్రసంగము చెయ్య ప్రారంభించగానే సభలో లెక్కించలేనంతమంది సభ్యులు లేకపోవడంగమనించి ఉపసభాపతి గంట కొట్టించారు.

మూడు రోజులుగా సభలో వ్యవహారం ఈ విధంగా ఉన్నదని, ఒకటి రెండుసార్లు సభనే వాయిదా వేయవలసిన పరిస్థితి వచ్చిందని 12.30, ఒంటి గంటవరకు కోరం లేక సభ వలనగా ఉంటే అర్థముచేసుకోగలంకాని ప్రశ్నోత్తరాల సమయం అవడంతోనే సభలో లెక్కించలేనంతమంది లేకపోవడం విచారకరమని అన్నారు.

శ్రీ వాసిలాల : మంత్రులు ఇక్కడివుంటే లెక్కించలేనంతమంది సభ్యులు ఉండగలరు.

ఉపసభాపతి : అది నిజం.

శ్రీ డి. సీతారామయ్య (కమ్యూ.) మూడోవంతు సభ్యులు మా బలానికి లెక్కించలేనంత స్థితి ఉన్నారు. అధికారపక్షంవారి బాధ్యత హెచ్చుగనుక వారిని హెచ్చరించాలి.

శ్రీ ఎం.ఎ. సుబ్బరాజు (కం) 90 మంది లెక్కించలేనంత స్థితి ముగురు సభ్యులేనా ?

శ్రీ సీతారామయ్య : మామూలుగా మా సభ్యులు లెక్కించలేనంతమంది ఉంటూనే ఉన్నారు.

మధ్యలోనే మళ్లీ సభ్యులు జారిపోకుండ చూడాలని ఉపసభాపతి అన్నారు.

మ్యూజియంలో పెళ్ళి

మాస్కో, మార్చి 18 పరస్పరం ప్రేమించుకొన్న రెండు పాండాలకు (ఈశాన్య హిమాలయాలలో వివసించే పిల్లిజాతి జంతువులు) అనుకొన్న దానికంటే రెండువారాల ముందుగా వివాహం చేయడానికి పశువైద్య అధికారులు నిన్న అనుమతించారు.

లండన్‌నుంచి వచ్చిన ఆడ పాండా చీ—చీయ, మాస్కో మ్యూజియంలోని మగ పాండా యాన్—యాన్‌ను, యిప్పుడు 70 గజాల దూరంలో వేర్వేరు బోనులలో వుంచారు. వచ్చే వారం ఆ రెండు బోనులను దగ్గరకు చేర్చుతారు. అప్పుడు రెండుపాండాల ప్రవర్తనను శాస్త్రజ్ఞులు పరిశీలిస్తారు.

30 రోజుల తర్వాత వాటి రెండిటికి "వివాహం" చేయాలని అధికారులు అనుకొన్నారు. అంటే ఇప్పుడు గడువును 14 రోజులు తగ్గించారు.

చైనా వెలుపలవున్న పాండాలలో చీ—చీ, యాన్—యాన్‌లు మాత్రమే 'సర్వధం'లో వున్నాయి. చీ—చీ 'లల్లి'గా లండన్ తిరిగి వెళుగలదని అధికారులు ఆశిస్తున్నారు.

పాకిస్తాన్ గూఢచారులు అనే అనుమానంపై అరెస్టులు

1965 వివరాలు : రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18 : పాకిస్తాన్‌కు వేగుచేదే పేరు గూఢచారి చర్యలతో సంబంధం ఉందన్న అనుమానంపై, 1965లో 89 మందిని అరెస్టు చేయటం జరిగిందని, నేడు రాజ్యసభలో దేశీయ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ వి. సి. శుక్లా రాజ్యసభలో వెల్లడించారు.

చైనా తాబేదార్లు అనే అనుమానంపై అదే సంవత్సరంలో ఇద్దరిని అరెస్టు చేయటం జరిగింది.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 18 : నిర్ణీతమైన ప్రణాళికా లక్ష్యాలను సాధించడంలో దానికి అయా శాఖల మంత్రి బాధ్యుడని ప్రభుత్వం నిర్ణయించాలని నేడు రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త సూచించారు.

సేన్‌తో వామపక్షాల చర్చలు ప్రారంభం

ఒక ఒప్పందానికి రాగలమని ఆశిస్తున్నట్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, మార్చి 18 :

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో మామూలు పరిస్థితి పునరుద్ధరణకు, శాసనసభ కార్యకలాపాలు మామూలుగా నిర్వహింపబడడానికి అవకాశాలను కనుగొనే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ పి. సి సేన్, వామపక్ష ఐక్యసంఘటన ప్రతినిధుల మధ్య నేటి ఉదయం ఇక్కడి చర్చలు ప్రారంభమైనవి.

పదిమంది సభ్యులుకల ఈ ప్రతినిధి వర్గానికి శ్రీ జ్యోతిబాసు నాయకత్వం వహించారు.

పది వామపక్ష రాజకీయపార్టీలతో ఏర్పాటైన ఈ ఐక్యసంఘటన ఇటీవల రాష్ట్రంలో ఆహార ఆందోళనను ప్రారంభించింది. ఈ వామపక్షాలలోని పి. ఎస్. పి., ఫార్వర్డ్ బ్లాక్‌లు మాత్రం నేటి చర్చలలో పాల్గొనలేదు.

నేటి ఉదయం చర్చలు రెండు గంటలసేపు జరిగినవి. ఇవి మధ్యాహ్నం మళ్లీ కొనసాగుతాయి.

ఈ చర్చలలో ప్రస్తావించబడిన అంశాలను ఏ వర్గంవారు కూడా వెల్లడించలేదు. అయితే సమావేశానంతరం శ్రీ సేన్ పత్రికావారితో మాట్లాడుతూ, ఏదో ఒక ఒప్పందానికి తాము రాగలమని ఆశిస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో ప్రతిపక్షాలతో సంప్రతించడానికి శ్రీ సేన్ వ్యతిరేకించిన అనంతరం వామపక్షనాయకులతో ముఖ్యమంత్రి సమావేశం జరపడం ఇదే మొదటిసారి.

ఈ చర్చలకుముందు ముఖ్యమంత్రి ప్రతిపక్షాలకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవి.

రాజకీయ ఖైదీల విడుదల, కోర్టు విధించిన జరిమానా రద్దుకు పునరుద్ధరణ, లేఆఫ్ ప్రాంతాలకు క్రమబద్ధంగా లేఆఫ్ వంపిణీ, కిరోసిన్ సక్రమంగా పంపిణీ జరగాలన్న వామపక్షాల నాలుగు కోర్కెలపై నేడు చర్చల ప్రధానంగా జరిగినవి.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రితోపాటు మరికొందరు మంత్రులు, కాంగ్రెస్ శాసనసభ్యపార్టీ కార్యనిర్వాహకులు కొందరు హాజరైనారు.

—:o:—

అక్రా, మార్చి 18 : తన సాంకేతిక నిపుణులను ఉపసంహరించుకోవలసినదిగా టర్కీయులు మన సైనికప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని మరి 70 మంది టర్కీయులు నిన్న అక్రానుంచి మాస్కోకు జయులుదేరివెళ్లారు.

వీరిలో చాలామంది ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, వాణిజ్య, ఆర్థిక నిపుణులు, పారిశ్రామిక నిపుణులు ఉన్నారు. ఉపుత్య ప్రతినిధులు వీరిలో లేరు.

జయంతి నౌకాసంస్థపై విచారణకు సంఘం

రాజ్యసభలో సంజీవరెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18 :

జయంతి నౌకాసంస్థపై వచ్చిన ఆరోపణలను విచారించేందుకు సంఘం నియమించాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు నేడు రాజ్యసభలో కేంద్ర రవాణామంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

శ్రీ దయా భాయ్ పటేల్ ప్రారంభించిన అరగంటసేపు చర్చలో జోక్యం లిగించుకొని శ్రీ రెడ్డి ప్రసంగిస్తూ యీ సంఘంలో ప్రభుత్వం తరఫున శ్రీ పై. ఎస్. సుబ్రమణియన్ ఉండగలరనీ, ఆడిటర్ జనరల్ తరఫున ఒక ప్రతినిధి ఉండగలరనీ అన్నారు.

ఆ సంస్థపైనా సంస్థ అధ్యక్షుడు శ్రీధర్మతేజపైనా కొన్ని ఆరోపణలు ఉన్నాయనీ, ఏవైనా లోపాలు ఉంటే దానిని ఎవరూ కప్పిపుచ్చరనీ మంత్రి అన్నారు.

ఈ ద్వి సభ్య సంఘం నుండి నివేదిక అందేలోగా తాము శ్రీ ధర్మతేజను విమర్శించదల్చలేదని శ్రీ రెడ్డి అన్నారు.

—:o:—

కార్మిక సమస్యలు పరిశీలించే సంఘాలు రాష్ట్రాలలో ఏర్పాటు : మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18 : కార్మికుల అనేవర సమస్యలను పరిశీలించే త్రైపాక్షిక స్థాయీ సంఘాలను, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మైసూర్, పుదుచ్చేరి రాష్ట్రాలలో ఏర్పాటు చేయటం జరిగిందని నేడు రాజ్యసభలో శ్రీ రామ సుబాయ్ కార్మిక మంత్రి శ్రీ జగజ్జీవన్‌రామ్ తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో అటువంటి సంఘాలను ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు జరిగినప్పటికీ అక్కడ కార్మికులను మామూలుగా చర్చించే గుజరాత్‌లో ఇదివరకే ఉన్నందున ఆ రాష్ట్ర ప్రభుత్వం అట్టి సంఘాలను నియమించే అవసరత లేదని భావిస్తున్నదనీ కార్మికమంత్రి తెలిపారు.

మహారాష్ట్రలో పారిశ్రామికోద్భత్తి, పారిశ్రామిక సంబంధాల సంఘం, మద్రాసులో అత్యవసర ఉత్పత్తి సంఘం కార్మికులు, యజమానుల మధ్య సమస్యలను పరిశీలిస్తున్నవనీ తెలియ చేసినట్లు కూడా మంత్రి తెలియచేశారు.

అట్టి త్రైపాక్షిక స్థాయీ సంఘాలను ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రతిపాదనకు తతిమా రాష్ట్రాల నుంచి ఏమీ సమాధానం అందలేదు.

—:o:—

ఆహార ధాన్యాల వ్యాగన్ల దోపిడికి విఫలయత్నం

(స్వకీయ విలేఖరి)

మార్కాపురం, మార్చి 18 : కేంద్ర ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థకు చెందిన ఆహార ధాన్యాల గల వ్యాగన్లను దోచుకోడానికి గత బుధవార రాత్రి 40 మంది దుండగులు చేసిన యత్నం పోలీసుల సకాలంలో రావడంవల్ల విఫలమయింది.

పోలీసులను చూడడంతోనే దుండగులు పారిపోయారు. ఆహారధాన్యాల వ్యాగన్లు, తదితర వ్యాగన్‌లు యిప్పుడు పాతవిశాఖపట్నం స్టేషన్ యార్డులో వున్నాయి. కొంతమంది యువకులు వ్యాగన్‌లకు కన్నాలుపెట్టి తిండిగింజలు బయటకు తీసుకొంటున్నారు.

ఆహార వాణిజ్యసంస్థ బ్రాంచి అధ్యక్షుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఈ సందర్భంలో తాను పోలీసు సహాయాన్ని కోరానని, ఆ స్థలంలో కొంతమంది కావిస్టేబుళ్లను పంపడానికి వారు అంగీకరించారని చెప్పారు.

అయితే భారతప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థ వ్యాగన్లున్న ప్రాంతం మంచిదికాదు. ఆ ప్రాంతమంతా ముసలివాడ, ఆ ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన మురికివాడలను తొలగించడానికి పోర్టుట్రస్ట్ అధికారులు, పోలీసులు, పురపాలక సంఘంవారు చర్యలు తీసుకొనట్లయితే, రైల్వే ఆస్తుల దోపిడీ, అపహరణ ప్రమాదాలను నివారించడం సాధ్యంకాదు.

ధాన్యం లెవీ సేకరణ: భావే అభిప్రాయం

పురూలియా, మార్చి 18 : ప్రస్తుత ఆహార కొరత పరిస్థితుల్లో ధాన్యం లెవీ సేకరణ తప్పనిసరి అయినదని నిన్న యిక్కడ ఆచార్య వినోబాభావే పేర్కొన్నారు.

అయితే లెవీ సేకరణ బలవంతంగాను, నిర్బంధంగాను చేయటం కూడదని ఆచార్య భావే అన్నారు.

గ్రామ సేవా కార్యక్రమం ద్వారా లెవీ సేకరణం చేసిన, ధాన్యం లెవీ సేకరణ ప్రభుత్వ యంత్రాంగం, ద్వారా చేయకూడదని ఆచార్య భావే పేర్కొన్నారు.

ఎ. ఆర్. టిడిప
(ఆంధ్రప్రదేశ్)

తాత్కాలికమైన ఒక మెడికల్ ఉద్యోగానికు షెడ్యూలు కులముల అభ్యర్థులుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వీరికు రు.130—5—175—ఇబి—6—205 మరియు సాధారణ అలవెన్సులు. కనీస అర్హతలు : హైస్కూలు లేక ఎల్క్ట్రీషియన్ లేక ఫిట్టర్ మెకానిక్‌గా గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూట్‌నుండి కాంపిటెన్సి సర్టిఫికేటుగాని లేక డిప్లొమాగాని పొందియుండి పేరుపొందిన ఎర్కుషాపునందు ఈ క్రింద తెలిపిన వృత్తులలో కనీసము రెండు ఏండ్ల అనుభవముపొందియుండవలెను. (1) లేత్ వర్క్ (2) కార్పెంటరీ, (2) ఎలక్ట్రికల్ వైరింగ్, సోల్డరింగ్, (4) ఫిట్టింగ్ మరియు ప్లంబింగ్, (5) ఏర్‌కండిషనింగ్‌ప్లాంట్స్ మరియు (6) ఇంటర్నల్ కంబస్టన్ ఇంజిన్స్. లేక పై (1) నుంచి (4) వృత్తులలో ఒకటి లేక ఎక్కువవాటిలో కనీసం 5ఏండ్లు పనిచేసిన అనుభవము. వయసు: ఉద్యోగి నియామక సమయమునకు 18—27ఏండ్లమధ్య. షెడ్యూలు కులములవారికి 5 ఏండ్లు సడలింపబడును. ప్రభుత్వ కార్యాలయములు లేక సంస్థలలో పని చేయువారు తమ అధికారులద్వారా దరఖాస్తు చేయవలెను.

దరఖాస్తులు తమ పేరు, అడ్రసు, వయసు, కులము (షెడ్యూల్డ్ కులములవారుగానైన లేక షెడ్యూలు కాస్ట్ అని సూచించేవారైనా సర్టిఫై చేయబడవలెను.) అర్హతలు, వివిధ అనుభవముల వగైరా వివరములతో స్టేషన్ ఇంజినీర్, ఆల్‌ఇండియా రేడియో, కడపవారికి 30—3—1966 తేదీలోగా చేరవలెను. అపేక్షపేసిన యోగ్యతా పత్రములు జతపర్చవలెను.

DA-24(199)/65

మద్రాసు హైకోర్టు
దావా నెం. 2254/1965

వాది : జె. రామయ్యనాయుడు.
ప్రతివాది : నెల్లుపల్లి వెంకటరెడ్డి, విజయనూరు, ఉదయగిరి తాలూకా, నెల్లూరుజిల్లా.

ప్రతివాది నుండి రు. 242—60 ఖర్చులతో రాబట్టుకొనుటకై దావాలు దాఖలుచేయబడినవి. పై దావా II అడ్డి కోర్టులో 26—3—66 తేది ఉ. 11.00 గంటలకు విచారింపబడును. ప్రతివాది అనాడు కోర్టుకు హాజరు కాకున్నచో ఎక్‌పార్టీగా విచారించి తీర్మానింపబడును.

ఎస్. నాగ రాజరావు, వాదితరఫు వకీలు

ఆంధ్రప్రదేశ్ అటవీకాఖ.ఏలూరు
వేలం నోటీసు

తి. 21—3—1966తేది ఉదయం 10 గంటలకు శ్రీ ఏలూరు జిల్లా పశ్చిమ సర్కిల్ వారిచే కన్నాపురం టింబరు డిపోలోని సుమారు 10,000 ఘన అడుగులు లేక 283—1680 ఘన మీటర్లు పోగుకొండ టేకు, మారుజాతి కలప మరియు సుమారు 250 ఘన అడుగులు లేక 7—0.792 ఘన మీటర్లు బూరుగు, లాట్లువారీగా వేలం వేయబడును.

పాటదార్లు ప్రతి లాటుకు పాటకు పూర్వం రు. 300 ధరావత్తు, పాట అనంతరము పాట మొత్తములో 1/10 భాగము చెల్లించవలెను. అదితర షరతులకు ఏలూరు జిల్లా పశ్చిమ అటవీ సర్కిలులోగాని, కన్నాపురం రేంజి ఆఫీసులోగాని సంప్రదించవలయును.

(సం) E చిన్నిస్వామి,
జిల్లా అటవీ శాఖాధికారి, ఏలూరు.

దక్షిణ వియత్నాంలో రాజకీయ సంక్షోభం
సైనిక పాలనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు

సైగాన్, మార్చి 17 :

దక్షిణ వియత్నాంలో తిరిగి రాజకీయ సంక్షోభం తలయెత్తే సూచనలు కన్పిస్తున్నాయి. సైనికపాలనకు స్వస్తి జరిగి, ప్రజాస్వామ్యబద్ధమైన ప్రభుత్వం ఏర్పడాలన్న ఆందోళన దేశంలో ప్రారంభమైంది.

సైగాన్‌లోని బవుద్ధమతం కేంద్ర కార్యాలయంవద్ద నిన్న పదివేలమంది ప్రజలు పాల్గొన్న సభలో పలువురు ప్రముఖ బవుద్ధ నాయకులు మాట్లాడుతూ, సైనిక ప్రభుత్వం వైదొలగి, ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికయ్యే ప్రభుత్వానికి స్థానం యివ్వాలని కోరారు.

గత వారాంతంలో అయిదు ఉత్తరాది రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు ప్రారంభమైన తర్వాత దక్షిణ వియత్నాం రాజధానినగరంలో ఇంతమంది గుమికూడడం ఇదే మొదటిసారి.

ఉత్తరాదినగరమైన దనాంగ్‌లో సైనిక పాలనకు వ్యతిరేకంగా నిన్న పదివేలమంది ప్రదర్శనలు జరిపారు.

ఇదిలా వుండగా 'డి' యుద్ధమండలంలో వీట్‌కాంగ్ గెరిల్లాలు నిన్న అమెరికా గారిమ్మటుందలం స్థావరంపై పెద్దఎత్తున దాడి జరిపాయి.

ఈ సంఘటనలో 142 మంది గెరిల్లాలు మరణించారని అమెరికా సైనిక ప్రతినిధి తెలిపారు.

విద్యుచ్ఛక్తికి ఒకే రేటు
ఇప్పట్లో సాధ్యం కాదని కేంద్రమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 17: దేశం మొత్తానికి సంబంధించి విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటయే దాకా విద్యుచ్ఛక్తి రేట్లను దేశం అంతటికీ ఒకే విధంగా రూపొందించే ప్రసక్తి లేదని నేడు శ్రీ ఆర్. సింగ్, శ్రీ ఆర్. రామనాథన్ చెట్టియారు తదితరులు లడిగిన ప్రశ్నకు జవాబుగా కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహమ్మద్ స్పష్టం చేశారు. అటువంటి అఖిల భారత గ్రిడ్ ఏర్పాటుకు అయిదునుంచి పది సంవత్సరాలు పట్టగలదని అంతకుముందు సహాయమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలియచేశారు. విద్యుచ్ఛక్తి రేట్లలోసమానత తెచ్చే విషయంలో 10 రాష్ట్రాలు కొంత వరకు చర్యలు తీసుకొన్నవని శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్ అన్నారు.

వ్యవసాయంలో ఉపయోగపడే విద్యుచ్ఛక్తి విషయంలో యూనిట్‌కు 12 పైసల కన్నా ఎక్కువ రేటువున్న రాష్ట్రాల్లో 12 పైసలకన్నా ఎంత ఎక్కువఉంటుందో ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ యిస్తున్నదని శ్రీ అహమ్మద్ వివరించారు. వ్యవసాయ ప్రయోజనాలకు 12 పైసల కంటే తక్కువ చార్జీచేసే రాష్ట్రాల విషయంలో సబ్సిడి ప్రశ్నయే ఉత్పన్నం కాదని ఆయన అన్నారు.

—:o:—

'దేవునికే నేను జవాబుదారీని'
ఇండోనీసియా అధ్యక్షుడు సుకర్నో ప్రకటన

సింగపూర్, మార్చి 17 : ఇండోనీసియా అధ్యక్షుడు సుకర్నో గత రాత్రి ఒక ప్రకటనచేస్తూ తాను ఆటు దేవుడికి, ఇటు పార్లమెంటుకు మాత్రమే జవాబుదారీ అని పేర్కొన్నట్లు జకార్తా రేడియో తెలియజేసింది.

అధ్యక్షుడు సుకర్నో తన అధికారాన్ని యావత్తూ సైన్యాధికారి జనరల్ సుహార్తోకు అప్పగించిన నాల్గురోజుల తర్వాత ఈ ప్రకటన వెలువడింది.

సహాయకులను నియమించుకునే పూర్తి అధికారం తనకు ఉన్నదని శ్రీ సుకర్నో అన్నారు.

అధ్యక్షుడు శ్రీ సుకర్నో ఇప్పటికీ దేశాధినేతగానే ఉన్నారని సైన్యాధికారి జనరల్ సుహార్తో ఒక ప్రకటనలో తెలియజేశారు. గత వారములో సంభవించినది సైనిక తిరుగుబాటు కాదని ఆయన అన్నారు.

చందాదారుల ట్రంక్ డయలింగ్ సర్వీసు
మద్రాసు బెంగుళూరుల మధ్య మార్చి 19 నుండి ప్రారంభం

బెంగుళూరు, మార్చి 17: మార్చి 19 వ తేదీనుండి బెంగుళూరు మద్రాసులమధ్య చందాదారుల ట్రంక్‌డయలింగ్ సర్వీసు ఏర్పరచడంతో దక్షిణ భారతదేశంలో ఆధునిక ట్రంక్ టెలిఫోన్ సౌకర్యాలను అంకురార్పణ జరిగిందనవచ్చును.

ఈ ఏర్పాటువలన యిప్పుడు యీ నగరాల మధ్య టెలిఫోన్‌లో సంభాషణలకు యివ్వబడున్న వార్షిక (5 రూపాయలు) లో 35 పైసలు తగ్గుతుంది.

ప్రతిరోజు బెంగుళూరునుండి మద్రాసుకు 600 ట్రంక్‌కాలులు జరుగుతున్నాయని టెలిఫోన్స్ జిల్లా మేనేజరు శ్రీ కె. ఆర్. డి. అయ్యంగార్ పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు. బెంగుళూరులో ఫిబ్రవరి నెలాఖరుకు సుమారు 17 వేల టెలిఫోన్‌లు ఉన్నాయని కూడ ఆయన అన్నారు.

ఈ రెండు నగరాలలో గల చందాదారులు ట్రంకు టెలిఫోన్‌ద్వారా సంభాషించేటప్పుడు వారి సంభాషణ తతి రహస్యంగా అట్టిపెట్టబడుతుందనీ, టెలిఫోన్‌లు పని చేయుటలో లోపం కనబడితేతప్ప సిబ్బంది జోక్యం చేసుకొనరని కొత్త పద్ధతిని వివరిస్తూ శ్రీ అయ్యంగార్ అన్నారు.

పురపాలక సంఘం అభివృద్ధి కార్యక్రమాలు
అధ్యక్షుని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చేపట్టిన కార్యక్రమాన్ని చురుకుగా సాగుతున్నదనీ గ్రామీణ ప్రజలు బాగా ఆ కార్యక్రమానికు చేయూతయిస్తున్నారనీ, గత రాత్రి, పత్రికల వారితో మాట్లాడుతూ, పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి తెలియచేశారు. గత నెలలో జిల్లాలోని అన్ని గ్రామాల్లో, మొత్తం మూడు వేల మందికి వాసెక్టమీ ఆపరేషన్లు జరిగినవని వారు తెలిపారు.

మార్చి 25 నుంచి 30 దాకా చివరి సారిగా మరో వేయి వాసక్టమీ ఆపరేషనులు జరుగగలవని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బాగా తోడ్పడుతున్నారని వారు తెలిపారు.

ఇంతవరకు ఆహార రిస్థితి క్షీణించలేదు కాని, చెరువులు అన్నీ ఎండిపోవటంవలన ముందుముందు పరిస్థితి విషమించవచ్చని తెలిపారు. రెండు రోజుల క్రిందట జరిగిన రెవిన్యూ బోర్డు 5ఎ సభ్యుడు శ్రీ అస్‌గర్ హుస్సేన్ అధ్యక్షతను శ్రీ శ్రీశైలం ప్రాజెక్టు పునరావాస సంఘం సమావేశంలో ప్రాజెక్టు క్రింద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజల పునరావాసానికాను ఉద్దేశించిన ప్రాంతంలో 8 వేల ఎకరాలను, 5 వేల ఎకరాల అరణ్య ప్రాంతాన్ని ఇంకా గుర్తించ ప్రాంతాల్లో కొంత భూమిని మొత్తం, 30 వేల ఎకరాల భూమి ని కేటాయించాలన్న ప్రతిపాదన పరిశీలింపబడిందని చెప్పారు. మొత్తం జిల్లాలోని 60 గ్రామాలు మునిగిపోగలవనీ 40 వేల ఎకరాల సేద్యపు భూమి కూడా దెబ్బ తినగలదనీ వా తెలిపారు. మహబూబ్‌నగర్‌పుర పాలక సంఘాధ్యక్షుడు, శ్రీ ఎస్. రంగయ్య రు. 1. లక్ష ఖర్చులతో రహదారి బంగళా నిర్మింపబడగలదనీ, ఏప్రి లో, శంకుస్థాపన జరుపవలసిందిగా గవర్నరును అభ్యర్థిస్తున్నామనీ తెలియచేశారు. కళాశాల నిమిత్తం కొంత స్థలం యిచ్చామని అన్నారు. పాకీ పనివారి వాడ ఒక స్థ రు. 50 వేలతో నిర్మింపగలదనీ, దీనికి కేంద్ర రవాణా పౌర విమానయానమంత్రి శ్రీ నీలం సంజీ రెడ్డిని శంకుస్థాపన చేయవలసిందిగా అభ్యర్థించనున్నామనీ కూడా ఆయన పేర్కొన్నారు. 1959 లో పురపాలక సంఘం వార్షిక జమ్మెటు రు. 2 లక్షలనీ యిప్పుడు రు. 5 లక్షలకు పెరిగిందనీ పురపాలక సంఘాధ్యక్షుడు వివరించారు.

రవాణావ్యవస్థ ద్వారా 8 కోట్లు
గురుమూర్తి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18 : రాష్ట్ర రవాణా వ్యవస్థ సరళంగా, లాభసాటిగా, ప్రయోజనకరంగా వ్యవహరించబడుతోందని, రోడ్డు రవాణా వ్యవస్థ కూడ మెరుగు అయిందనీ, రాష్ట్ర రవాణా వ్యవస్థ ద్వారా ఎనిమిది కోట్ల రూపాయల ఆదాయం వస్తోందని కార్మిక శాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి యివ్వాళ శాసన సభలో కార్మిక శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

ఉప సభాపతి శ్రీ వాసుదేవ కృష్ణాజీ నాయక్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.

మంత్రి చర్చకు సమాధానం యిస్తూ 1965లో రోడ్డు ప్రమాదాల సంఖ్య 1084కు తగ్గిందని అన్నారు. కార్మికులకు యజమానులకు స్నేహం పెంచటానికి సామరస్య మార్గాన్ని అవలంబిస్తున్నామనీ, చాల సందర్భాలలో తామే సామరస్యాన్ని సాధించామనీ మంత్రి చెప్పారు. పరిశ్రమల్లో కమ్యూనిస్టు నాయకులు కూడ గర్హించటం సంతోషకరమన్నారు.

అధికార పక్షంవారు దౌర్జన్యాన్ని అవలంబిస్తున్నారని శ్రీ నీలం సంజీ రెడ్డి ఆరోపించారు. అహింసా సిద్ధాంతాన్ని కాంగ్రెసు వారు అడుగుగా పెట్టుకొన్నారనీ హింస సిద్ధాంతముగా పెట్టుకొని అహింసను కమ్యూనిస్టులు అమలు చేస్తున్నామనడము సంతోషమని మంత్రి చెప్పారు.

కోత తీర్మానాలు వీగిపోయాక పద్దుపై వ్యయానికి సభవారు అంగీకరించారు.

సభ రేపు ఉదయం 8—30 గంటలకు వాయిదా పడినది.

జెమినీ-8 పల్టీలవల్ల భూమికి దింపివేత
వ్యోమనౌకకు ఈ చిక్కులు ఏర్పడడానికి ఇంకా కారణాలు తెలియలేదని అధికారుల ప్రకటన

వాషింగ్టన్, మార్చి 18

బుధవారంనాడు జెమిని 8 రోదసీ నౌకకు సాంకేతికి సంబంధమైన చిక్కులు ఏర్పడినప్పుడు అది పల్టీలుకొట్టి గిర గిర తిరిగడం ప్రారంభించినట్టు నిన్న ఇక్కడ విడుదల చేసిన టేప్ రికార్డర్ ప్రకటనవల్ల తెలియవచ్చింది

రోదసిలో అమెరికన్ వ్యోమగాములకు ప్రథమ పర్యాయంగా ఏర్పడిన ఇబ్బంది ఇదే అయినప్పటికీ, రోదసీయాత్రికులు సీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, డేవిడ్ స్కాట్‌లు ప్రశాంతంగా వ్యవహరించినట్టు టేప్‌ద్వారా వెలువడిన సంభాషణలద్వారా తెలియవచ్చింది.

తమ 71 గంటలయాత్రలో 11 గంటల లోపువరకు తగ్గించుకొని బుధవారంరాత్రి భూమికి తిరిగి రావలసివచ్చిన రోదసీయాత్రికులు జెమినీ—8 నౌక ఎజినారాకెట్‌తో సంధింపబడిన కొద్దిసేపటిలో ఈ నౌక అటూఇటూ వూగి గిరగిర తిరగడం ప్రారంభించినట్టు తెలిపారు.

ఇది తీవ్రసమస్యగా తాము భావిస్తున్నట్టు ఆర్మ్‌స్ట్రాంగ్ అంతరిక్షయాత్రా డైరెక్టర్ జాన్‌వోడ్‌కు వర్తమానం పంపారు. "మేము రోదసీనౌకలో అటూ, ఇటూ దొర్లుతున్నాము. అంటే ఎజినాతో సంబంధం తెంచుకున్నాం" అని వర్తమానం పంపారు.

టేప్‌రికార్డు చేయబడిన ఈ సంభాషణలను ఆ సమయంలో విడుదల చేయలేదు. వ్యోమగాములుగాని, అంతరిక్ష విహారయాత్రకాని క్లిష్టస్థితిలో పడినట్లు ఇక్కడ భావించబడింది.

అయితే వ్యోమగాములు ఆర్మ్‌స్ట్రాంగ్, స్కాట్‌లనుంచి కాని, డైరెక్టర్ వోడ్జ్ వ్యాఖ్యల ద్వారాకాని ఇలాంటి ఆందోళనకరమైన సూచన లేవీ కానరాలేదు. అదేశాలు ప్రశాంతంగా పంపబడినవి.

టేప్‌రికార్డు చేయబడిన సంభాషణల వల్ల జెమినీ—8కి కలిగిన చిక్కులకు కారణాలు తెలియలేదు. ఈ నౌక ఇలా దొర్లడానికి కారణం ఏమిటి ?

దీనికి సమాధానం కనుగొనడానికి రోదసీ పంస్థ అధికారులకు, వ్యోమగాములకు కొన్ని రోజులు పట్టవచ్చునని తెలుస్తున్నది.

తమ అంతరిక్షయాత్రి త్వరగా ముగించాలని వ్యోమగాములు కోరలేదుకాని, భూమికి తిరిగి రావలసిందిగా వారిని ఆదేశించినాడు, వారు ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

డైరెక్టర్ వోడ్జ్ పెక్కుసార్లు ఈ సమస్యను గురించి అడిగారు. వ్యోమగాములు రెండు సార్లు వర్తమానం ఇవ్వడం ప్రారంభించారు కాని, వార్తాసంబంధాలకుచెందిన సమస్యలవల్ల దీనికి అవరోధం కలిగింది.

ఎజినా రాకెట్ జెమినీ—8ని ఢీకొనలేదని యిజువుచేసుకొనేందుకై ఈ రాకెట్ ఎక్కడ వున్నదో తెలుసుకొనేందుకై వోడ్జ్ ప్రధానంగా ఆందోళన వ్యక్తపరిచారు.

జెమినీ—8 నౌక అదేవేగంతో గిరగిర తిరగడం ప్రారంభించినపుడు, దానినికంట్రోలు చేసే సాధనాలు సరిగా పనిచేయలేదని ఆర్మ్‌స్ట్రాంగ్ తెలిపారు.

ఆర్మ్‌స్ట్రాంగ్ జెమినీ—8 నౌకను ఎజినాతో విడదీసినా ఈ నౌక గిరగిర తిరగడం ఆగనందువల్ల, దీనిని అదుపులోకి తెచ్చేందుకు ప్రత్యేక సాధనాన్ని వ్యోమగాములు ఉపయోగించవలసి వచ్చింది.

అయితే ఈ ప్రత్యేక సాధనాన్ని ఒకసారి వినియోగించినా వెంటనే సాధ్యమయినంత త్వరలో యాత్ర పూర్తిచేసుకొని భూమికి తిరిగి రావలసి వున్నదని, సూచించబడినందువల్ల, వ్యోమగాములను భూమికి తిరిగి రావలసిందిగా వోడ్జ్ దేదేశించవలసి వచ్చింది.

రోదసిలో అత్యంత భయానక సాహసకృత్యాన్ని చేసి, క్షేమంగా తిరిగి వచ్చిన ఇద్దరు రిపబ్లికన్ వ్యోమగాములన యుద్ధ నౌకలో ఫ్రాంక్ దివి ఒకినావాకు నిన్న తీసుకువచ్చారు.

జెమినీ—8 రోదసీ నౌక అంతరిక్షంలో మరొక నౌతోపాటు ధీంకబడి కొద్ది సేపటలో చిక్కులు ఏర్పడ్డ తర్వాత అవసరంగా భూమి దింపివేయడానికి కారణాన గురించి రోదసీ అధికారులు తెలియచేశారు.

రోదసిలో నిన్న జెమినీ—8 నౌకకు ఏర్పడిన చిక్కులు పూర్తి వివరాలు ఇంకా తెలియలేదు కాని, ఇప్పుడు జెమినీ—8 లో ఆర్మ్‌స్ట్రాంగ్ అనే వ్యోమగాముడు రోదసి నౌకలో గిర గిర తిరగడం ప్రారంభించి నితెలియజేశారు.

ధనికులకు దేవాలయ భూములను కట్టబెట్టేయత్నం
గుంటూరు దేవాలయభూముల వేలం వాయిదాపై శాసనసభలో పలువురు సభ్యుల విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18 : ఏళ్లతరబడిగా ఉంటున్న పేదలను తరిమివేసి, గుంటూరు అక్కమ్మ దేవాలయ భూములను పలుకుబడి గల, ధనికులైన వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం, జరుగుతున్నదా ? అని రాష్ట్ర శాసనసభలో నిన్న శ్రీ వాసిలా ప్రశ్నించారు.

ఈ భూములను కొందరు వ్యక్తులకు కట్టబెట్టటం అన్నది ప్రశ్నకాదని వీటిని వేలం చేయాలా, సంప్రదింపులద్వారానే నిర్ణయించిన ధరకు అమ్మాలా అన్నదే ప్రశ్న అని మంత్రి చెప్పారు. సాధ్యమైనంత తక్కువ లావాదేవీలతో, సాధ్యమైనంత ఎక్కువ ప్రయోజనం దేవాలయాలకు సమకూరాలన్నదే, ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న విషయమని ఆయన అన్నారు.

ఈ దేవాలయ భూములను, సంప్రదింపులద్వారా ధర నిర్ణయించికాక, వేలంద్వారానే అమ్మాలని హైకోర్టు తీర్పు ఒకటి ఉన్న విషయం వాస్తవం కాదా అని శ్రీ టి.వి.ఎస్. చలపతిరావు ప్రశ్నించారు. ఈ భూములలో వనతిగృహాలు నిర్మించి, ఇంతవరకూ వాటిలో ఉన్న పేదప్రజలకు ఆ గృహాలను అద్దెకు ఇచ్చే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందా అనికూడా ఆయన అడిగారు.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంఘం త్వరలో సమర్పించనున్న నివేదికలో ఈ విషయాలన్నీ పరిశీలింపబడతాయని మంత్రి అన్నారు.

గుడిసెలు వేసుకుంటున్న పేద ప్రజానీకాన్ని ఖాళీ చేయించి, శ్రీ వాసిలా చెప్పిన ప్రకారం ఆరులక్షల రూపాయలు లభించగల పదకొండు ఎకరాల భూమిని ధనికులు, పలుకుబడిగల వారూ అయిన వ్యక్తులకు 1.10 లక్షలకు అమ్మేసేందుకే ఇదంతా జరుగుతోందా అని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు.

ప్రస్తుతం ఈ భూములలో గుడిసెలు వేసుకొని ఉంటున్న పేద ప్రజానీకానికి, న్యాయమైన, సమంజసమైన ధరలకు ఈ భూములివ్వాలని ఆయన సూచించారు.

ఈ విషయ లన్నింటినీ, సంఘమూ, ప్రభుత్వమూ పరిశీలించగలవని మంత్రి చెప్పారు.

భూములను కొనదలచిన సొసైటీలో సభ్యులెవరన్న అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ, సభ్యులెవరో తమకు తెలియదనీ, రాజ్యసభ సభ్యులైన శ్రీ కె వెంగళరెడ్డి సొసైటీఅధ్యక్షులని మాత్రం తెలుసుననీ మంత్రి అన్నారు.

శ్రీ వెంగళరెడ్డి ముఖ్యమంత్రికి బంధువా అని ప్రశ్నించగా, ఆ విషయమై తమవద్ద సమాచారమేమీ లేదని మంత్రి చెప్పారు.

తెన్నేటి విశ్వనాథం : వెంగళరెడ్డిగారు ముఖ్యమంత్రి అన్నగారని తెలియదనడం న్యాయశాఖామంత్రికి, న్యాయంగాలేదు.

మంత్రి : సభ్యులకు తెలిసికూడా, నా చేత చెప్పించాలని, గుచ్చి గుచ్చి అడగడము ఎంత న్యాయమో, ఇదికూడా అంతే న్యాయం.

తెన్నేటి : మేము చెప్పినదాంట్లో నిజము ఉన్నది. మీరు చెప్పినది తప్పు.

గుంటూరులోని అక్కమ్మ దేవాలయ భూముల విషయం మాకేందుకు ఏర్పాటైన సంఘంలో ఎవరెవరున్నారన్న అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ, ఈ సంఘానికి జిల్లాకలెక్టరు అధ్యక్షులనీ, పోలీసు సూపరింటెండెంట్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్, శ్రీ కె. లింగారెడ్డి, ప్రొఫెసర్ పాలకుర్తి ఇందులో సభ్యులనీ మంత్రి చెప్పారు.

ఇలాంటి సంఘాలను కాంగ్రెస్ సభ్యులతో నింపివేయడంవల్లనే అల్పాచిక్కులూ ఉత్పన్నమవుతున్నాయని శ్రీ పర్వతరావు అన్నారు. కాంగ్రెస్‌వాళ్లల్లో గుడిసెకాక, గుడిలోని లింగాల్ని కూడా మింగేవారున్నారుకాబట్టే, ఇటువంటి సంఘాలలో ఇతరవర్గాలవారిని కూడా వేసి, ఇలాంటి తప్పులు జరిగకుండా ఉండడంలో ప్రభుత్వం తోడ్పడగలదా ? అని ఆయన ప్రశ్నించారు.

ఈ వ్యాఖ్యలకు శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు తీవ్రవ్యంగ్యం తెలుపుతూ, వాటిని రికార్డులోనుంచి తొలగించాలని కోరారు.

పిల్లలమర్రి : కాంగ్రెస్‌వాళ్లలో అలాంటివాళ్లు లేరని మీరు బుజువు చేయగలరా ?

టి. వి. ఎస్. చలపతిరావు : మీదాకాల్లో అంతకన్నా ఘనులు వున్నారు

ప్రతిపక్షాలవారు అలాంటి వ్యాఖ్యానాలు చేసి, కాంగ్రెసుపార్టీలోని అలాంటి వ్యక్తులున్నారన్న భావంతో మాట్లాడటం సబబుగా లేదని న్యాయశాఖామంత్రి అన్నారు

ఉపసభాపతి : కాంగ్రెస్ సభ్యులందరూ అలాంటివారేనన్న అర్థం వచ్చేటట్లు ప్రతిపక్షం మాట్లాడటం కాంగ్రెస్‌లో కొందరు అలాంటివారే మాత్రమే వారన్నారు.

అలాంటి ఒక పూలో యిలు పార్టీలను దిగజార్చి కూడా చేర్చుకుంటూరా అన్న శ్రీకాకుళం సభ్యులు ప్రశ్నిస్తూ, ఈ సూచనతో ఏకీభవిస్తున్నానని సాధారణ [illegible] సూచనను పరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో అత్యవసర ఉత్పత్తి సంఘాలు
మంత్రి గురుమూర్తి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18 : పాగాకు ఫ్యాక్టరీలు, బియ్యం, నూనెమిల్లులలోత్పత్తి, వందమందికి పైగా పనిచేస్తున్న పారిశ్రామిక సంస్థలలో, అత్యవసర ఉత్పత్తి సంఘాలను ఏర్పాటుచేయటం జరుగుతుందని, రాష్ట్ర కార్మిక, రవాణా శాఖలమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి నిన్న శాసనసభలో చెప్పారు.

ఇలాంటి సంఘాల ఏర్పాటుకు చర్యలు గైకొనబడుతున్నవని ఆయన అన్నారు.

1966—67 సంవత్సరంలో, మరికొన్ని బస్సు స్టేషన్లు, డిపోలు, నిర్మించవలసి, ప్రతి జిల్లా ప్రధాన కేంద్రంనుంచి రాష్ట్ర రాజధానితో నేరుగా రవాణా సౌకర్యాలు కలిగించేందుకు దూర మార్గాలలో బస్సుల రవాణా ఏర్పాటుకు, చేపట్టవలసి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రతిపాదించినదని మంత్రి చెప్పారు.

వాహనాలపై పన్నులు పద్దుక్రింద రు. 17 లక్షలు, రోడ్డు రవాణా సంస్థ పద్దుక్రింద 60 లక్షలు, కార్మిక, ఉద్యోగ పద్దుక్రింద 1,31,71,000 రూపాయలకు సంబంధించిన బడ్జెట్ గ్రాంటులను ఆయన ప్రతిపాదించారు.

కల్లు, అమ్మకం, కల్లుగీతల కార్మికులకు బియ్యం, పిండి, పప్పుమిల్లుల కార్మికులకు, ఫౌండ్రీలు, జనరల్ ఇంజనీరింగ్ పరిశ్రమల కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించేందుకై ప్రస్తుతం వారి పరిస్థితులను విచారించేందుకు త్వరలోనే సంఘాల నేర్పాటు చేయటం జరుగుతుందని కార్మికమంత్రి చెప్పారు.

1966—67 లో రోడ్డురవాణాసంస్థ పెట్టుబడిలో తనవాటాక్రింద, రాష్ట్ర ప్రభుత్వం అరవైలక్షల రూపాయలు కేటాయించినదని మంత్రి చెప్పారు.1966—67 లో రవాణాసంస్థ పథకానికి, సుమారు రెండు కోట్ల రూపాయలు పెట్టుబడి అవసరమని ఆయన చెప్పారు. ఇందులో కేంద్రం 20 లక్షలు యిస్తుందని ఆశిస్తున్నామని, పక్కన యిచ్చేపద్ధతిపైన అరవైలక్షలు యివ్వడానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, అంగీకారం తెలిపారని మంత్రి చెప్పడంవారు భవిష్యత్తులో అదనపు అవసరాలకు, బహిరంగ బుణాల సేకరణ జరపాలని ప్రతిపాదించబడిందన్నారు.

ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కలుగజేయాలని, విహారయాత్రా సర్వీసులు ప్రారంభించాలని, రవాణాసంస్థ లక్ష్యిస్తున్నదని, విహారయాత్రికులకు త్వర, అనుకూల రవాణా సౌకర్యాలు కలిగించడానికి టూరిస్టులను కూడా ప్రవేశపెట్టబడుతుందని మంత్రి చెప్పారు.

మార్చి నెల [illegible] ఒకటి ఏర్పాటుతుందని శ్రీ గురుమూర్తి చెప్పడంవారు.

అత్యవసర ఉత్పత్తి సంఘాలను కలిగిన సంస్థలలో, ఉత్పత్తి చెప్పుకోదగ్గంత పెరిగి, పని ఎగవేత బాగా తగ్గిందని మంత్రి చెప్పారు.

వివిధ సహకార సంఘాలు, దుకాణాల చట్టం అమలుచేసే యంత్రాంగం, కార్మిక సంఘాలు మొదలైనవి పనిచేసే తీరును ఆయన విమర్శించారు. ప్రణాళికా పథకాలను ప్రస్తావిస్తూ, పారిశ్రామిక పథకాల వృత్తివిద్యా శిక్షణపథకం, శిక్షణపొందుతున్న వారికి సంబంధించిన చట్టం అమలు, మొదలైనవాటి విస్తరణకు 36 లక్షలు కేటాయించడం జరిగిందని, ఆయన వెల్లడించారు.

ఎరువుల ఉత్పత్తిలో విదేశీసంస్థల పాత్ర
ప్రభుత్వం ఉదారమైన పరతులు యివ్వడం లేదని అలగేశన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18 : ఎరువుల ఉత్పత్తి పరిశ్రమలో విదేశీ కంపెనీలకు ప్రభుత్వం అతి ఉదారమైన షరతులు ఇవ్వజూపుతున్నదనటం నిజంకాదని పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ ఒ.వి. అలగేశన్ నేడు రాజ్యసభలో అన్నారు.

శ్రీ భూపేశ్‌గుప్తా అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ అలగేశన్ జవాబు చెబుతూ దేశ సౌభాగ్యానికి వ్యతిరేకంగానూ, ఆహారోత్పత్తి కృషికి వ్యతిరేకంగానూ ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకొనదు అన్నారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం ఎరువులవిధానాన్ని శ్రీ గుప్తా, శ్రీ గుజ్రాల్, శ్రీ అర్జున్‌అరోరాలు తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ విధానంపై దేశంలో కనబడిన ఆందోళన దృష్ట్యా ప్రభుత్వం తన విధానం మార్చుకోవలదా ? అని వారు అడిగారు.

నాల్గవ ప్రణాళికాంతానికి ఇప్పుడు విదేశీ సహాయంతో పూర్తిచేయదల్చుకున్న పథకాలు పూర్తి అయినప్పటికీ కూడా ఈ రంగంలో ప్రభుత్వానికి మూడుటి రెండువంతులు అదుపు ఉండగలదని శ్రీ అలగేశన్ అన్నారు.

ప్రభుత్వం అనుసరించే విధానంవల్ల దేశం ప్రమాదభరిత మార్గంలో పయనిస్తున్నదని ఎవరూ భావించక్కరల

అమృతసరానికు హుకుంసింగ్ రాక

జనసంఘం, సిక్కు నాయకులతో చర్చలు

అమృత్‌సర్, మార్చి 17 : లోక్ సభా సభ్యుడు సర్దార్ హుకంసింగ్, పార్లమెంటు సభ్యులు, సర్దార్ ఉత్తమ్‌సింగ్ దుగ్గల్, గ్యాసీలాల్, భోపింగ్ ముసాఫిర్ నేడు న్యూఢిల్లీ నుంచి, ఇక్కడకు వచ్చిన ఫలితంగా, ఇక్కడ అకాలీ జనసంగ్ వర్గాలలో మరో చోటులు ముమ్మరంగా కొనసాగాయి.

పాటియాలా మహారాజా కూడా తిరువాత పోత విమానంలో యిక్కడకు వచ్చారు. పంత్ ఫతేసింగ్‌తో, ఒక గంట పైగా సర్దార్ హుకుంసింగ్, సమావేశం జరిపారు. తరువాత ఆయన పంత్‌తో కలిసి భోజనం చేశారు. పంజాబ్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి మరీర్యంగా వారు చర్చించారు.

తిరోమణి సిరుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షులు పంత్ సింగ్, పంత్‌ఫతేసింగ్‌కు చర్చల్లో తోడుగా ఉన్నారు.

తరువాత వ్యక్తిగత వాదాలో పంత్‌ఫతేసింగ్‌కు కలుమకోటం జరిగింది, సర్దార్ హుకుంసింగ్ పత్రికా విలేకరులకు తెలియ చేశారు.

పాటియాలా మహారాజా "ప్రస్తుతానికి చెప్పడంలేదు. రాజకీయాలు గురించి ఏమీ లేదు." అని విలేకరులకు చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి నుంచి ఏమీ సందేశం తాము తీసికొని రాలేదని ఒక ప్రశ్నకు సర్దార్ హుకుంసింగ్ తెలిపారు.

సర్దార్ హుకుంసింగ్, పాటియాలా సంస్థానాలు (ప్రభుత్వంలో తాము సాధారణ మైన చర్చలు జరిపామని పంత్‌ఫతేసింగ్ తెలియ చేశారు.

—:—

ఉపసభాపతిపై పొదరక్షలు విసిరివేత

మధ్యప్రదేశ్ విధానసభలో వింత సంఘటన

భోపాల్, మార్చి 17: మధ్యప్రదేశ్ విధానసభ నేటి ఉదయం సమావేశం అయిన కొద్ది సేపటిలో జనసంఘపక్ష ఉపనాయకుడు శ్రీ పండరీనాథుడత్తా అధ్యక్షస్థానంలో ఉన్న ఉపసభాపతి శ్రీ ఎస్. పి. శ్రీవాస్తవపై తన పాదరక్షలను విసిరారు. అనంతరం ఆయన సభనుండి వెళ్లిపోయారు. వెంటనే రక్షక దళాలు సభలో ప్రవేశించి సభ్యులందరినీ ముమ్మరంగా జనసంఘంవారిని యువతలకి లాగివేశాయి. పిరంధరదీ ఉపసభాపతి అంతకు ముందు సభనుండి నిష్క్రమించటం జరిగింది. మరో ముగ్గురు జనసంఘ సభ్యులను సభ బయటకు లాగుకొని పోయారు.

జనసంఘ సభ్యులు రక్షకదళాలకు మధ్య తోపులాట సంగతులు పాగుతూవుండగా, ఉపసభాపతి సభను అయిదు నిమిషాలపాటు వాయిదా వేశారు.

పాలంపేట వైమానిక విమాన చోదక శిక్షణాలయంలో పుట్టిర్లు లైన వారికి ఈ నెల 12 న భారత వైదాలి దళాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌధురి బింగులు, బ్రేళెట్లు గుచ్చుతున్న దృశ్యం.

రాష్ట్రాలు ఓవర్ డ్రాఫ్టుల పద్ధతికి స్వస్తిచెప్పించేయోచన

లోక్‌సభలో బడ్జెట్ పై చర్చకు జవాబిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడి

అదనపు పన్నుభారం భరించే శక్తి పరిశ్రమలకు కలదని సచిన్ చౌధురీ వాదం

న్యూఢిల్లీ, మార్చి 17 :

రాష్ట్రప్రభుత్వాలు రిజర్వుబ్యాంకు నుంచి ఓవర్‌డ్రాఫ్టులు తీసుకోవడాన్ని నిలువరించేందుకు, లోగడ అవి తీసుకున్న ఓవర్‌డ్రాఫ్టులను మూడునుంచి ఐదు సంవత్సరాలలో అంతమొందించేందుకు తీసుకోవదగు దర్యలను గూర్చి కేంద్రప్రభుత్వం ప్రస్తుతం ఆలోచిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధురి నేడు లోక్‌సభలో చెప్పారు.

రాష్ట్రాలు తాము ఖర్చు పెట్టవలసిన మొత్తాల కంటే హెచ్చు మొత్తాలు ఖర్చు పెడుతున్నాయని అంగీకరిస్తూ, ఈ సంవత్సరం బడ్జెట్‌లో అవి "ఇతోధికమైన వాస్తవికతను" ప్రదర్శించాయన్నారు.

పెక్కు రాష్ట్రాల బడ్జెట్ ప్రతిపాదనలను పరిశీలించిన మీదట మొత్తం రు. 71 కోట్ల తరుగులో సుమారు రు 36 కోట్లు కొత్త పన్నుల ద్వారా భర్తీ చేయడానికి ప్రయత్నం జరిగినట్లు విదితమైందన్నారు.

బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చకు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరమిస్తూ ఈ విషయం ప్రస్తావించారు. ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలని చర్చ సందర్భంగా సభ్యులు గట్టిగా వాదించారు.

ఆర్థిక మంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ 5% సిబ్బందిని తగ్గించేందుకు తమ మనస్సు ఒప్పలేదనీ, దానివల్ల 125 వేల మందికి ఉద్యోగాలు పోతాయనీ ఆయన చెప్పారు.

తమ నూతన పన్ను ప్రతిపాదనలను, ప్రభుత్వ ఆర్థిక విధానంలోని ప్రధాన అంశాలను శ్రీ చౌధరి గట్టిగా సమర్థించారు.

తమ బడ్జెట్ "సమ్మూత్పత్తికి అనుకూలమైనదనీ," దేశంలోని వాస్తవిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దానిని రూపొందించటం జరిగిందనీ ఆయన తెల్పారు.

సమ్మూత్పత్తిని అభివృద్ధి పరచే కృషిలో ప్రైవేట్ రంగం సహకారాన్ని అర్థిస్తూ, నూతన సంస్థల ఏర్పాటుకు పెట్టుబడి కొరతగా ఉన్నదన్న వాదాన్ని ఆయన ఖండించారు. శ్రేయస్సుల్లో విదేశీ ద్రవ్యానికి సంబంధించేనని తెల్పారు.

రసాయనిక ఎరువులకు సంబంధించి, ఒక అమెరికన్ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని శ్రీ చౌధరీ సమర్థించారు. (ఈ ఒప్పందం పాత ప్రతివాదాలకు కారణమైంది.)

బొకారో ఉక్కు కర్మాగారానికి ఆదిలో వేసిన రు 600 కోట్లు అంచనా ఇప్పుడు మించిందనీ, కొన్ని యంత్రాలను దేశంలోనే తయారు చేసుకోవాలని భావించటమే ఇందుకు కొంత వరకూ కారణమనీ ఆర్థిక మంత్రి వివరించారు.

ప్రైవేట్, ప్రభుత్వ రంగాల మధ్య తాము ఎట్టి వివక్షత చూపటం లేదనీ, రెండు రంగాలూ సమ్మూత్పత్తికి సాధనాలని తాము భావిస్తున్నామని శ్రీ చౌధరి అన్నారు.

ఆచార్య కృపలానీ, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా గారల అభ్యంతరాలకు ఆర్థిక మంత్రి కట్టుదిట్టంగా ప్రత్యుత్తర మిచ్చారు. శ్రీ చౌధరి గంటన్నర సేపు ప్రసంగించారు.

కాంగ్రెసు సభ్యులు మధ్యమధ్య హర్షధ్వానాలు చేశారు.

ఆర్థిక మంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ, తాము అదనంగా విధించిన రు. 40 కోట్లు లేక రు. 42 కోట్లు భారాన్ని భరించే తాహతు పరిశ్రమలకు కలదన్నారు.

పన్ను భారాన్ని వంపిణీ చేయటంలో అన్యాయం జరిగిందనీ, ధనవంతులను మరింత ధనవంతులుగానూ, పేదవారిని మరింత పేదవారుగానూ చేయటం జరిగిందనీ వచ్చిన విమర్శను శ్రీ చౌధరీ తిరస్కరించారు.

బోనస్ వాటాల విషయంలో ఇచ్చిన మిన్నహాయింపు సదుపాయాలను ఆయన సమర్థించారు.

ఈ సందర్భంలో ప్రస్తావించి, ధనవంతులనూ మరింత ధనవంతులను చేయులేదని నిరూపించడానికి యత్నించారు.

కొత్తగా విధించిన రు 100 కోట్లు పన్నులలోనూ, పరిశ్రమలపై రు 40 కోట్ల నుంచి 42 కోట్లు పడతాయని చెబుతూ, "పరిశ్రమలను గూర్చి ప్రతిపక్షంలోని మిత్రులు కున్నంత తక్కువ అభిప్రాయం నాకు లేద"ని చెప్పారు. ఆ భారం పరిశ్రమలు మోయలేనంతగా లేదని కూడా చెప్పారు.

దిగుమతులపై అంక్షలు ఉన్నప్పటికీ, 1965 సంవత్సరంలో అంతకు మునుపు సంవత్సరంలో కంటే రు 100 కోట్ల మేరకు దిగుమతులు ఎక్కువ అయ్యాయనీ, బ్యాంకులలో "కుటుంబాల అక్కౌంట్లు" (అనగా రు. 1500 లకు పైగా డిపాజిట్ చేసేవారు,) కూడా పెరిగాయనీ, దీనిని బట్టి డబ్బు ఉన్నదు వెల్లడి అవుతున్నదనీ ఆర్థిక మంత్రి అన్నారు.

ఆచార్య కృపలానీ: బ్లాక్ మార్కెట్ డబ్బు.

శ్రీ చౌధరి : బ్లాక్ మార్కెట్‌ను వీలైనంత వరకూ అదుపు చేయటమే ప్రభుత్వ అభిమతం. ఈ ప్రయత్నంలో కృత కృత్యులం అవుతామో కామో చూడవలసి ఉంది. దుష్టశిష్ట శక్తుల మధ్య ఎప్పుడూ సంఘర్షణ అన్నది ఉంటూనే ఉంటుంది. దేవతలకు రాక్షసులవల్ల ఎప్పుడూ ఇబ్బంది కలుగుతూనే ఉంది."

"బ్లాక్ మార్కెట్ అనే రాక్షసిని అంత మొందించేందుకు మన మందరం కలసి కట్టుగా కృషి చెయ్యాల"ని కూడా ఆయన చెప్పారు.

లూధియానాలో 17 సార్లు కాల్పులు

12 మందికి గాయాలు : 48 గంటల పాటు కిర్ఫ్యూ విధిస్తూ ఉత్తర్వు

అంబాలా, మార్చి 17 : లూధియానాలోని చౌరా బజార్ ప్రాంతంలో ఈ సాయంత్రం సుబా వ్యతిరేక ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు 17 సార్లు కాల్పులు జరిపారు. అల్లరి మూకలు ఒక ఇత్తడి సామానుల దుకాణాన్ని దోచుకున్నారు.

ఈ కాల్పుల మూలంగా ఒక స్త్రీ సహా సుమారు 12 మంది గాయ పడినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో ఆరుగురిని ఆస్పత్రిలో చేర్చారు.

బాష్పవాయువు ప్రయోగం వల్ల ఫలితం కనిపించని మీదట తుపాకి కాల్పులకు ఉత్తర్వు లివ్వటం జరిగింది.

అల్లరిజనం పోలీసులపై పదేపదే రాళ్లు, సోడాబుడ్లు విసిరారు.

చౌరా బజార్ చౌక్, గిర్జాగర్ ప్రాంతాలో జిల్లా మేజిస్ట్రేట్ 48 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

కర్ఫ్యూ విధించబడిన ప్రాంతంలో తిరుగుతున్న ఏ వ్యక్తినైనా సరే కాల్చివేయవలసిందని కూడా ఆయన ఉత్తర్వు చేశారు.

నిన్నటి పోలీసు కాల్పులలో గాయపడి, ఈ ఉదయం మరణించిన బాలకృష్ణన్ అనే యువకునిభౌతికకాయాన్ని తీసుకుని సుమారు 4 వేల మంది జనం అంతకు మునుపు పూర్తి గింజగా బయలుదేరారు. ఈ పూరేగింపు ప్రశాంతంగానే ముందుకు సాగింది.

నిన్నటి కాల్పులలో గాయపడిన సుబాష్ చంద్ర అనే మరో వ్యక్తి పరిస్థితి ఇప్పుడు మెరుగుగానే ఉన్నట్లు తెలియ వచ్చింది.

రాష్ట్రంలో, ప్రత్యేకించి, లూధియానా, జలంధర్ పట్టణాలలోని పరిస్థితిని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఎప్పటి కప్పుడు తెలియజేయటం జరుగుతున్నదని తెలియ వచ్చింది.

జలంధర్ పట్టణంలో ఈ వేళ ప్రశాంతంగానే ఉన్నది. కొట్లాట గాని, గృహదహనాలు గాని సంభవించినట్లు ఈ సాయంత్రం వరకూ వార్తలు అందలేదు. నిన్న ఆ పట్టణంలో జరిగిన అల్లర్ల మూలంగానూ, పోలీసుల కాల్పుల మూలంగానూ నిన్న సాయంత్రం ముగ్గురు యువకులు, ఈ వేళ ఉదయం మరో ఇద్దరు మరణించారు.

జలంధర్ నగరంలోని కొన్ని ప్రాంతాలలో విధించబడిన కర్ఫ్యూ దృష్ట్యా యూనివర్సిటీ పరీక్షలను వాయిదా వేయవలసి వచ్చింది.

పంజాబీ సుబా విషయమై ప్రస్తుతం జరుగుతున్న అల్లర్ల సందర్భంగా పోలీసుల కాల్పుల వల్ల ఇంతవరకూ 11 మంది మరణించినట్లు అధికారుల అంచనాలు తెల్పుతున్నాయి.

—:—

ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, మార్చి 17 : ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., పాలిటెక్నికల్ పరీక్షలలో ప్రతిభావంతంగా (రాంకులతో) ఉత్తీర్ణులైన విద్యార్థులకు, మెరిట్ స్కాలర్ షిప్పులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

అంతేకాక అలాంటి విద్యార్థులపుతయారు చేసిన పాఠశాలలకు భవనాలు, తదితర సౌకర్యాల నిమిత్తం ప్రత్యేక గ్రాంటు ఇవ్వటం జరుగుతోంది.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ సంగతి ప్రకటించారు.

ప్రతిభావంతంగా ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రీయూనివర్సిటీ కోర్సులో చేరదలిస్తే వెలకు రు. 100 చొప్పున, ప్రొఫెషనల్ కోర్సులలో చేరదలిస్తే వెలకు రు. 150 చొప్పున, వారికి ఇవ్వటం జరుగుతుంది ఇందు నిమిత్తం ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు 24 వేలు ప్రత్యేకించటం జరిగింది ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేసే విద్యాసంస్థలకు రు 25 వేలు ప్రత్యేక గ్రాంటు ఇవ్వటం జరుగుతుంది

శ్రీ బలరామిరెడ్డి ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రొఫెషనల్ కళాశాలలో ప్రవేశం కల్పించేందుకై ప్రవేశ పరీక్ష నిర్వహించే విషయమై ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదన్నారు.

రాష్ట్రంలో ప్రత్యేక ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం ముందు లేదని కూడా ఆయన తెల్పారు.

ఆత్మార్పణ బెదరింపు మానితేనే ప్రశాంతత

పంజాబులో ఉభయ వర్గాలకు ఆచార్య కృపలానీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 17: పంజాబ్‌లో ప్రశాంతత నెలకొనాలంటే ఉభయ పక్షాలు (జనసంఘం, అకాలీ) "ఆత్మార్పణ" బెదరింపు మానివేయాలని, పార్లమెంటు సభ్యుడు ఆచార్య కృపలానీ నేడు ఒక ప్రకటనలో సూచించారు.

ఆత్మాహుతివ్యవహారం పదిలివేసే, ఉద్రిక్తత సడలి ఉభయవర్గాల ప్రతినిధులు కలసి విశ్వసనీయులైన కొందరు జాతీయ నాయకులతో చర్చించి, పంజాబు విభజన అనుకూలురు, ప్రతికూలుల మధ్య సామరస్యమైన పరిష్కారం కోసం ప్రయత్నించవచ్చు అని ఉభయవర్గాలకు ఆచార్య కృపలానీ విజ్ఞప్తి చేశారు.ఉభయ పక్షాల నాయకులకు విజ్ఞప్తి చేస్తూ ఆయన "పంజాబీలు చాలా ధైర్యస్థులు, దేశ భక్తులు. వారు పరస్పరం ఒక పక్షమైనా మరొక పక్షం వారిపై విశ్వాసం పుంచి, వ్యవహరించగల సమర్థులు" అని పేర్కొన్నారు.

ఢాకా, మార్చి 17: ఇక్కడకు తూర్పుగా 50 మైళ్ల దూరంలో ఉన్న బ్రాహ్మణ బారియాలో సంఘర్షణల సందర్భంగా, పోలీసులు, హైస్కూలు విద్యార్థుల గుంపుపై కాల్పులు జరిపిన ఫలితంగా, ఒక వ్యక్తి మరణించాడు. ఏడుగురు గాయపడ్డారు.

పాక్‌తో పోరు: 50 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, మార్చి 18 : గత సెప్టెంబరులో పాకిస్తాన్‌తో సంభవించిన పోరాటం వలన భారతదేశానికి 50 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. ఈ ఖర్చులో భారత దేశం పోగొట్టుకున్న సామగ్రి కూడ చేరి ఉన్నది.

1965—66 సంవత్సరానికి రక్షణశాఖ నేడు ప్రచురించిన వార్షిక నివేదికలో యీ విశేషాలు తెలిపారు.

—:—

పొట్టిశ్రీరాముల జయంతి

గాంధి, కిసాన్ చర్కాలపై సూత్ర యజ్ఞం

విజయవాడ, మార్చి 17: శ్రీ పొట్టి శ్రీరాముల జయంతిపుత్సవం నిన్నటిరోజు యిక్కడ పలు ప్రాంతాలలో నిరాడంబరంగా జరుపబడింది.

ఖద్దరు సంస్థానం వారి గాంధివిలాప భవనంలో సూత్రయజ్ఞమత జరిగింది. ఈ సందర్భంలో గాంధి చర్కా ప్రదర్శనం కూడా జరిగింది. చి. ఉప్పులూరి సుదర్శనం (18 సంవత్సరాలు) చి. ఉప్పులూరి కాశీవిశ్వ మోహన్ (12 సంవత్సరాలు బాలుడు) గాంధి చర్కా, కిసాన్ చర్కాల మీద నూలు పడికి ఏ చర్కామీద ఎంతెంత వేగంగా నూలు పడక వచ్చో నిర్ణయించుకున్నారు.

గాంధి చర్కామీద గంటకు 600 గజాల నూలు పడికితే కిసాన్ చర్కామీద గంటకు 516 గజములు మాత్రమే పడగలిగినట్లు శ్రీ రామశాస్త్రి కమిటీ అధ్యక్షులు వీక్షకులుగా పనిచేసిన శ్రీ మోదుకూరి బలరామేశ్వరరావు ప్రకటించారు.

రొడీషియా చక్కెరపై బ్రిటన్ ఆంక్ష

లండన్, మార్చి 18 : రొడీషియా తన పంచదార ఎగుమతులను నిరోధించటం ద్వారా బ్రిటన్ రొడీషియాపై విధించిన ఆంక్షలను మరింత కఠినం చేసింది.

ప్రతి సంవత్సరం రొడీషియాలో సుమారు లక్ష టన్నుల పంచదార ఉత్పత్తి అవుతుంది.

మార్చి 31వ తేదీన పంచదార ఎన్నికల అనంతరం పార్లమెంటు యీ నిర్ణయాన్ని ఆమోదిస్తే రొడీషియా పంచదారను కొనటం చట్టవిరుద్ధం అవుతుంది.

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రధాన వైద్యులు

ఆర్. శంకరనారాయణన్, B.A;BL

ప్రసిద్ధ సిద్ధ వైద్యులు చర్మవ్యాధుల నివుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర,తెల్ల పచ్చలు,చిడుము,నరాలు వగైరా వ్యాధులుగలవారు వీరిని సంప్రదించి ఔషధములు పుచ్చుకోవండి.

19 మార్చి : తణుకుల్లిగూడెం : శాంతివిలాస్, మెయిన్‌రోడ్. 20 మార్చి : రాజమండ్రి : శాంతి విలాస్, మెయిన్‌రోడ్. 21 మార్చి : కాకినాడ : ఉపిలాడ్డి, తిలక్‌వీధి, 22 మార్చి : తిరుపతి : హోటల్ భీమా, రైల్వేస్టేషన్ వద్ద. సంప్రదించువేళలు: ఉ. 8—12 & సా.2—5

ANANDA VAIDYASALAI, PALNI (S.I.)

దేవాలయాల భూముల అమ్మకం సమస్య

రాష్ట్ర స్థాయిలో సంఘం ఏర్పాటుకు

ప్రతిపక్షాల సూచన; మంత్రి తిరస్కృతి

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : రాష్ట్రంలోని కొన్ని నగరాలలోనూ, పట్టణాలలోనూ వున్న దేవాలయాల భూముల అమ్మకం విషయంలో అనుసరించదగిన విధానాన్ని నిర్ణయించేందుకు, రాష్ట్రస్థాయిలో ఒక సంఘం నియమించాలని, నేడు శాసనసభలో ప్రతిపక్షాలవారు పదే పదే కోరిన కోరికను, దేవాదాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గట్టిగా తిరస్కరించారు.

దేవాలయాల భూములున్న వివిధ పట్టణాలలో, నగరాలలో రాష్ట్రప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న స్థానిక సంఘాలు, స్థానిక పరిస్థితులను పరిశీలించి, ఈ భూములను అమ్మేవిధానంపై రాష్ట్రప్రభుత్వానికి నివేదిక సమర్పించగలవని ఆయన చెప్పారు.

శ్రీ వావిలాల సత్యప్రసాదరావు ప్రశ్నవల్ల వచ్చిన దేవాలయ భూముల అమ్మకం సమస్య ప్రస్తావన, త్వరలోనే చిన్నచర్చగా రూపొందింది. ఈ విషయమై లుకలుకలు చర్చజరిపే అవసరం లేదని, నిక్కచ్చిగా, మంత్రి తన అభిప్రాయం తెలిపినా, తమ ప్రశ్నలకు మంత్రి యిచ్చిన ప్రత్యుత్తరాలకు సంతృప్తి చెందని ప్రతిపక్ష సభ్యులు అరగంటసేపు చర్చజరగాలని కోరారు. ప్రతిపక్షం అభ్యర్థనను తాము పరిశీలించగలమని, అధ్యక్షస్థానంలోవున్న ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయుడు చెప్పారు.

పాతగుంటూరులోని కొర్లపల్లి అక్కమ్మ దేవాలయం భూములను, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సోదరులైన శ్రీ కె. వెంగళరెడ్డి అధ్యక్షతనవున్న హౌసింగ్ కార్పొరేషన్ కొనదలచిన కారణంగా, ఆ భూముల వేలాన్ని ప్రభుత్వం నిలిపివేసిందా అని, ప్రతిపక్ష సభ్యులు, మంత్రిపై ప్రశ్నల వర్షం కురిపించారు.

హైదరాబాద్, విజయవాడలవంటి యితర ప్రాంతాలలో కూడా దేవాలయ భూముల అమ్మకం విషయంలో ఒక ఏకీకృత విధానాన్ని రూపొందించాలన్న ఉద్దేశ్యంతోనే, గుంటూరులోని దేవాలయభూముల వేలం నిలిపివేయటం జరిగిందని, శ్రీ వావిలాల ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు.గుంటూరు పట్టణంలోని పరిస్థితులను పరిశీలించి, స్థానికంగావున్న అట్టి భూముల అమ్మకం విషయంలో అనుసరించదగిన పద్ధతి విధానాన్ని నిర్ణయించేందుకు,జిల్లాకలెక్టర్ అధ్యక్షులుగా మరి నలుగురు సభ్యులుగా రాష్ట్రప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసిందన్నారు.

గుంటూరుని పరీక్షగా పెట్టి కేసులనీ,అందువల్లనే ప్రభుత్వం తన నిర్ణయం అమలును గుంటూరులో ప్రారంభించినదనీ ఆయన చెప్పారు.

శ్రీ వెంగళరెడ్డి కోరికపైననే వేలం నిలిపివేయబడిన దనటం సరికాదని మంత్రి అన్నారు. భూములను అమ్మేవిషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నప్పుడు, ఆ భూములను వేలం వెయ్యకుండా, 1.10 లక్షలకు తమ సొసైటీకి అమ్మవలసిందిగా, శ్రీ వెంగళరెడ్డి కోరటం జరిగిందనీ, ఆయన చెప్పిన మొత్తమే ఆ భూములవల్ల వస్తుందని, దేవాదాయశాఖ పూహించిందనీ మంత్రి చెప్పారు. భూముల అమ్మకం విషయంలో అనుసరించదగిన విధానంపై ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొన్నదాకా, ఈ ఒక్క భూములేకాక యితరప్రాంతాలలోవున్న భూములను కూడా వేలం వేయవలదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఒకేరకమైన విధానాన్ని రూపొందించాలన్న ప్రభుత్వ కోరికవల్ల, వేలం నిలిపివేయబడినదని, ప్రధాన ప్రశ్నకు జవాబుగా మంత్రి చెప్పారు. భూముల వేలం నిలిపివేయవలసిందిగా శ్రీ వెంగళరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు యిప్పుడు చెబుతున్నారు. మంత్రిగారి సమాధానాలు పరస్పర విరుద్ధంగా వున్నాయి.

మంత్రి : ప్రధాన ప్రశ్నకు జవాబిచ్చేటప్పుడు కూడా, కేవలం శ్రీ వెంగళరెడ్డి విజ్ఞప్తివల్లకాక, సాధారణ విధానాన్ని నిర్ణయించాల్సిన ప్రభుత్వ కోరికవల్ల వేలం వాయిదా వేశామని చెప్పాను.

శ్రీ పిల్లలమర్రి : సభ్యుల ప్రశ్నలకు నేరుగా సమాధానాలివ్వకుండా, మంత్రి సుదీర్ఘమైన ప్రకటనలు చేస్తున్నారు.

ధనవంతులకు, ప్రయోజనాలు చేకూర్చేందుకు, దేవాలయభూములనుసహకార భవన నిర్మాణ సంఘాలకు యివ్వటం ప్రభుత్వవిధానంగా తయారైనదా అని శ్రీ వావిలాల ప్రశ్నించారు.

ఎయిర్ ఇండియా విమానయానాలు రద్దు

బొంబాయి, మార్చి 17 : భారత విమాన సిబ్బంది నిర్వహణ సభ్యులు రేపు ఉదయం 8 గంటలనుంచి సమ్మె చేయనున్నట్లు నోటీసు ఇచ్చి ఉన్నందున, తలెత్తి తెలియ జేసే పరిణామాలు దృష్టిలో పెట్టుకుని రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా నేటి రాత్రి ప్రకటించింది.

విజయవాడ అభివృద్ధికి విశిష్ట పథకం తయారీ

శాసన సభలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17: విజయవాడ పట్టణం అభివృద్ధికి విశిష్ట పథకాన్ని తయారుచేసి పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ పురపాలక సంఘాన్ని కోరిందనీ, దీనిని సమర్పించ దానికై 1966 డిసెంబరు 31 దాకా గడువు యివ్వవలసిందిగా విజయవాడ పురపాలక సంఘం కోరిందనీ పురపాలక వ్యవహారాలమంత్రి శ్రీ చెంచు రామానాయుడు నేడు శాసన సభలో శ్రీ లక్ష్మణస్వామికి తెలియజేశారు.

విజయవాడ పురపాలక సంఘపు కోరిక పరిశీలనలో ఉన్నట్లు కూడ ఆయన తెలిపారు.

మరొక స్వల్పవ్యవధి ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ యీ విశిష్టపథకం యిప్పుడు తయారవుతున్నదని అన్నారు.

విజయవాడ గుంటూరు పట్టణాల విశిష్ట పథకం పట్టణాభివృద్ధిశాఖ డైరెక్టరేట్ కార్యాలయం విజయవాడలోని ప్రాంతీయ విభాగానికి ఆదేశాలు యిచ్చినదా అని శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు ప్రశ్నించారు. లేక పోతే యీ పథకం తయారీకి విజయవాడ పురపాలకసంఘానికి తగినసౌకర్యాలు వున్నాయా అని కూడా ఆయన ప్రశ్నించారు.

విజయవాడ పురపాలకసంఘం పంపిన విజ్ఞప్తి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు మంత్రి తెలియజేశారు.

ఉర్దూకు ప్రాంతీయ బాష ప్రతిపత్తి తగదు

ముఖ్యమంత్రికి 120 మంది శాసన సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 17 : ప్రభుత్వం పెట్టిన అధికార భాషా బిల్లులో ఉర్దూ భాషకు ప్రాంతీయ భాష ప్రతిపత్తి ఇవ్వ వలసి వుంటేదని 120 మంది శాసన సభ్యులు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి నేడు సమర్పించిన ఒక విజ్ఞప్తి పత్రంలో సూచించారు.

విజ్ఞప్తి పత్రంపై సంతకం చేసిన వారిలో నేషనల్ డెమొక్రాట్లు, స్వతంత్రపార్టీ సభ్యులు ఇండిపెండెంట్ సభ్యులు ఉన్నారు.

అల్లర్లు మానవతకే అప్రదిష్టకరం

— రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ, మార్చి 17: దేశంలో యిటీవల జరిగిన అల్లరులు మానవులకే అగౌరవం అని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

ప్రజలలో కొందరు పరిస్థితి తెలిసి వారు యిట్టి చర్యలకు పూనుకోవ్వారని కేడి హోర్నెల్ చైత్య కళాశాల స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి అన్నారు.

భారతీయ సాంప్రదాయం ప్రకారం విద్య మనుష్యుల మనస్సులలో దుష్ట కాంక్షలను నిర్మూలించేట్టుగా ఉండాలి. జాతీయ అంతర్జాతీయరంగాల్లోవున్నభేదాభిప్రాయాలను ప్రస్తావించి శాంతియుత పరిష్కారం సాధ్యపడిన సమస్య లేదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

ప్రతి మనిషిలోను "దైవత్వం" ఉంది. మనం మన నుంచి మనమే ఎడబాటు కాకూడదు. విషయం బాహ్య స్వరూపాన్ని మాత్రమే పరిశీలించి, విషయాలోని ప్రధానాంశాన్ని వదిలి వేయటం వల్ల, జనులు తమ నుంచి తామే ఎడబాటు అవుతున్నారన్న విషయం మరుస్తారు అని డాక్టర్ రాధాకృష్ణన్ ఎరుక పరిచారు.

మనస్సు యొక్క తత్వం అంతటినీ పరిశీలించనంత వరకూ మీరు గరిపే విద్య అసంపూర్తిగానే ఉంటుందని పరిగణించానని నేను చెప్పేది. మనశ్శాంతి అలవరుచుకోవాలి" అన్నారు రాష్ట్రపతి రాధాకృష్ణన్.

మనస్సుకు ఉండే వ్యాధులను అన్నిటినీ నిర్మూలించుకోవాలని ప్రేక్షకులను (వీరిలో ముఖ్యంగా వైద్య పట్టభద్రులు, వైద్య విద్య అభ్యసించేవారు ఉన్నారు.) ఉద్బోధించారు.

ప్రాచీన భారత గ్రంథకర్త పతంజలి గురించి పేర్కొన్నారు. పతంజలి వైద్యం, వ్యాకరణం, యోగశాస్త్రం యీ మూడు ఉద్గ్రంథాలను రచించిన జ్ఞాని. "యోగ సూత్ర"ములను ఆయన రచించాడు.

యోగంద్వారా, మనోనైర్మల్యం,వాక్సుద్ధి, దేహారోగ్యం సంపాదించటం గురించి అందులో తెలిపంచబడింది.

విద్య పరిపూర్ణం అగుటకు దేహం, మనస్సు, ఆత్మల మూడింటి సంపుటీకరణం జరగటం అవసరం. ఈ విద్య సంస్థలో ఈ లక్ష్యానికి అనుకూలంగా విద్య బోధన జరుగుతున్నదని ఆశిస్తున్నాను అని డాక్టర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

వైద్య వృత్తిలోని వారు నియం చేసే భాధలు (ప్రధానంగా, యుద్ధం, తదితర కారణాల వల్ల ప్రత్యేకించి, కాని విద్యలో మనస్సు సంబంధమైన జాడ్యములను నిర్మూలించటం ప్రధానం అని రాష్ట్రపతి ఉద్బోధించారు.

మొదలు తమ స్వాగతోపన్యాసంలో కేంద్ర ఆరోగ్య మంత్రి, కళాశాలలో లోగడ పట్టభద్రులు అయిన శ్రీమతి సుశీలానయ్యర్ 1914లో అప

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. ఫాల్గుణ బహుళ త్రయోదశి 1966 సం. మార్చి 19 శనివారం శని త్రయోదశి: తె. 5—48; దస్మి: రా. 7—54; వర్జ్యం: తె. 3—59 మొదలు 5—47 వరకు.

1966 సం. మార్చి 20 ఆదివారం ఆశని దుర్దశి: పూర్తి: శతభిషం; రాత్రి 10—48; వర్జ్యం: తె. 5—56 మొదలు

ఆంధ్రపత్రిక

ఉరుకేయువి యొరరించిన
పరవశ యుప్రియము తవ మనంబునకును దా
పొదుతు పని పేయకునికి
కరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

విశ్వావసునామ సం. ఫాల్గుణ బహుళ త్రయోదశి శనివారం

పన్నులు: ఆర్థిక మంత్రి వివరణ

—:o:—

బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ కదీసి చౌధురి తాము 1966-67 బడ్జెట్‌లో విధించిన పన్నులను సమర్థించుకొన్నారు. తన సమర్థించుకోవడంలో ఆయన మహా చాకచక్యాన్ని చూపించారు. అది మెచ్చుకోతగిన విషయం. అయితే ఈ సందర్భంలో ఆయన చేసిన వాదన పద్ధతి మామూలు జనం కిర్లు చెప్పేదిగాఉంది. ముఖ్యంగా మన దేశంలో పన్నుల భారాన్ని గురించి ఆర్థికమంత్రి చెప్పిన మాట అంత సహజంగా లేదు.

పన్నులభారం ఆ ఈ దేశాలలో ఎట్లా ఉన్నదో చూచి తన భారంతో పోల్చి ఎక్కువగా తిన్నదనో, తక్కువగా ఉన్నదనో అనడం పరిపాటి అయిపోయింది. పన్నులభారం అధికంగా ఉన్నదనేవారు ఒక విధంగా చెబితే, భారంగా లేదనేవారు ఇంకోవిధంగా చెబుతున్నారు. ఇక్కడి అసలు విషయం ఇదికాదు. ఇంతటి పన్నులభారాన్ని భరించగల స్తోమతు ప్రజలకు ఉన్నదా అన్నది ఇక్కడి ముఖ్యవిషయం. వ్యాపార రుసుంమీద 42 కోట్ల రూపాయల పన్నులే ఇప్పుడు విధింపబడినదిగనుక ఆ భారాన్ని ఆ రంగం భరించగలదని ఆర్థిక మంత్రి అభిప్రాయపడుతున్నారు. కాని దేశంలో ప్రజానీకం అంతా మొదలుపెట్టిన దగ్గరనుంచీ ఈ పన్నులు విధించబడుతూనే ఉన్నాయి. మధ్యే మధ్యేవస్తే మెంటరీ ప్రతిపాదనలు కూడా తెచ్చి పన్నులు విధించిన సందర్భాలు ఉన్నాయి. పరిస్థితి ఇట్లా ఉన్నప్పుడు, ఇంతవరకు విధింపబడిన మొత్తం పన్నులభారాన్ని మదింపు చేసి ఆ భారమంతా జనం భరించగల స్తోమతును బాండగలిగి ఉన్నదా లని ఆలోచించాలి. కొన్ని ఇతర దేశాలలోకన్నా, ఈ భారం తక్కువగా ఉన్నదంటే చెల్లదు. ఆ దేశాలలో జనస్తోమతికూడా ఇక్కడి జనస్తోమతికు ఉన్న తేడాలను కూడా గమనించవలసి ఉంటుంది.

ఇప్పుడు తాను విధించిన పన్నులు దేశంలో పెట్టుబడుల నిర్మితికి ప్రతి బంధకాలు కావని కూడా ఆర్థికమంత్రి భావిస్తున్నారు. విదేశీ ద్రవ్యం సమ్యోగటి మహా కొత్త పరిశ్రమల స్థాపనకు పెట్టుబడుల లోటు రాని పింపడంలేదని ఆయన వాదం. పెట్టుబడుల జారీకోసం లైసెన్సులకోసం వచ్చిన దరఖాస్తులను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక మంత్రి ఈమాట అని ఉంటారు. కాని దేశంలో స్థాపించాలనే ప్రయత్నం మొదలుపెట్టి పెట్టుబడి లోపంవల్ల ఆగిపోయిన ఎన్నో శ్రమలమాట ఏమిటి? ఇవన్నీ విదేశీద్రవ్యం లోపంవల్లనే ఆగిపోవడంలేదు. ఇప్పుడు ఈ ముందుకు వస్తున్న పెట్టుబడి విదేశీ ద్రవ్య సాధనకోసం రావడంలేదని ఎట్లా అనగలం? అందువల్ల తరకమైన వాదంతో పెట్టుబడులను ఈ పన్నులవల్ల ప్రతిబంధకం ఏర్పడడం లేదని అనడంలో వాద చాకచక్యం తప్ప వాస్తవ స్థితి గోచరం కావడంలేదు.

రాబడి పన్ను విషయంలో 7400 రూపాయలవరకు వాలు సరి ఆదాయం గలవారికి రాహితీలు ఇచ్చామని ఆర్థికమంత్రి అంటున్నారు. ఇది నిజంగా జనం కిన్ను కప్పడం. రాబడి పన్ను అంచనాలలో కొన్ని అంకెలవరకు పన్ను మినహాయింపు మొత్తాన్ని పెంచారు. పెంచింది మరో 500 రూపాయలు. అంతేగాని పన్ను రేటులో మార్పు ఏమీ లేదు. పైగా 10 శాతం సర్‌ఛార్జీ విధించారు. ఇందువల్ల ఈ ఇచ్చిన రాహితీ వృథా అయిపోవడమే కాక భారంకూడా పెరుగుతున్నది. కొత్తగా పన్ను కిట్టవలసిన ఆదాయం పరిమితిలోనికి వచ్చేవారికి మినహాపూర్వంమంచి కిట్టుతూ ఉన్నవారికి ఇందువల్ల కలిగే లాభం ఏమీ లేదు.

ఇప్పుడు ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రతిపాదనల వలన జనం భారాన్ని అనుభవించకుండా ఉండాలంటే, ఈ విధించిన సర్‌ఛార్జీని ఎత్తివెయ్యాలి పూర్వం శ్రీ కృష్ణమాచారి రాబడిపన్ను పద్ధతిలో మార్పులు తెచ్చినప్పుడు అప్పటికి ఉన్న సర్‌ఛార్జీ పద్ధతిని ఎత్తివేసి తిరిగి వాటితో నిమిత్తం ఉండదన్న హామీఇస్తూ, వానిని అమలులోకి తెచ్చారు ఇప్పుడు తిరిగి ఆ పన్నుల రేట్లలో మార్పులు చెయ్యకుండా సర్‌ఛార్జీని విధించడం అన్యాయమే గాక దేశంలో పొదుపు పద్ధతిని నిరోధించడమే అవుతుంది. బ్యాంకులలో డిపాజిట్ ఖాతాలనుబట్టి జనం చేతుల్లో డబ్బు ఉన్నట్లునిరూపించి మాడడం ఏ దేశంలోనైనా హేతుకం కానిమాట దేశంలో కాదు. 100కి 80మంది ముప్పూటల ఎరిగా భోజనం లేని దేశంలో ఈరకమైన వాదం ఎబ్బెట్టుగా కనిపిస్తుంది.

పరోక్షపు సుంకాల నిర్ణయంలో ప్రజలకు ఎక్కువగా అవసరమయ్యే సామగ్రులపై తాను పన్నులు పెంచలేదని ఆర్థికమంత్రి వాదం కాని ప్రజలకు అవసరమైన వస్తువుల ధరలు పెరిగే విధంగా ఈ పన్నులను తాము పెంచలేదని అయిన అనలేదు ఎందుచేతనంటే ఈ విధించిన పరోక్షపు సుంకాల వలన కొన్ని రకాల వస్తువుల ధరలు విధిగా పెరుగుతాయి

పన్నులు విధించడమే తప్ప ఆ పన్నులను విధించడం మూలంగా ప్రజలకు చూపించవలసిన లాభాలను ప్రభుత్వం ప్రజలకు చూపించలేక పోతున్నది. ఎందుచేతనంటే పన్నులవలన వసూలు అవుతున్న మొత్తం ప్రభుత్వానికి రావిమ్యూ ఖాతాను తగిలే ఖర్చులను తిట్టుకొడానికే సరి పోతుంది. అందువల్ల ప్రభుత్వం నాన్-టాక్సు ఆదాయము అధికంగా పెంచుకోడానికి ప్రయత్నించాలి పైల్వేల నుంచి లాభాలు సేకరించే రంగంలో పరిశ్రమలు మొదలైన వాటివలన కూడా ప్రభుత్వం తన జనరల్ ఆదాయానికి వాటాలు అధికంగా లభ్యం అయ్యేట్లు చూచుకోవాలి అన్నింటికీ మించి ప్రభుత్వం ఖర్చులను తగ్గించుకొని డబ్బు పొదుపు అయ్యేట్లు చూచుకోవాలి ఇట్లా తన బాధ్యతను నిర్వహించుకుంటూ అభివృద్ధిగా పన్నులు విధిస్తూ ఉంటే అది దేశం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణం పెరగడానికి అవరోధం అవుతుంది.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సమస్యలు

సిబ్బందిలో క్రమశిక్షణను దిలజెట్టాలని, ఇందుకు తీవ్రకుసీర్యలవల్ల ఒకవేళ విమాన ప్రయాణాలకు ఆటంకం కలిగినా సరిగా చేయ రాదని ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషను (ఇ. ఏ. సి.)వారికి తాను ఆదేశాలు యిచ్చినట్టు కేంద్ర రవాణా, విమానశాఖలమంత్రి శ్రీ పంతులెడ్డి కొన్నాళ్ళ క్రితం రాజ్యసభలో ప్రకటించారు.

ఆయన ఇలా అన్నారంటే ఆ విమాన సంస్థ సిబ్బందిలో క్రమశిక్షణ లేనట్టు అర్థం చేసుకోవటమే. శ్రీ పంతులెడ్డి ఇటువంటి ఆదేశాన్ని యిచ్చిన వెంటనే సిబ్బందిలో కొందరు క్రమశిక్షణారాహిత్యంలో మెంగటంత్యాగ్రుడుగా ఆ విమాన ప్రయాణాన్ని రద్దు చేయటం జరిగాయి. జనవరి 30 వ తేదీన ఢిల్లీ నుండి అబ్బోకు వెళ్ళే విమాన ప్రయాణాన్ని రద్దు చేశారు. విమాన చోదకుడు ఒక ప్రత్యేక హెలికాప్టర్ వస్తే తాను విమానం నడపనని చెప్పారు. ఆ హెలికాప్టరు ఆయన శత్రువుగా భావించారు. ఆయనతో పాటే హెలికాప్టరును పంపలేదు. విమాన ప్రయాణాన్ని రద్దు చేశారు. అనాటి నుండి విమాన చోదకులు, విమానంలోని సిబ్బందికి మధ్య సంబంధాలు మీమాత్రం బాగుండలేదనే విషయాన్ని తెలియ చేసే సంఘటనలు కొన్ని జరుగుతూ వస్తున్నాయి.

విషయం లోతుగా తెలియనివారికి ఇదంతా విమాన చోదకులు, హెలికాప్టరు మధ్య మనం జరుగుతున్నట్టు కనబడుతుంది. హెలికాప్టరు విమాన సంస్థ సిబ్బంది సమూహాలో సభ్యురాండ్రు. సమాజ సభ్యులతా పరిణామాలు దీన్ని అదేశించింది. ఈ ఆదేశంలో లోపములు ఎక్కువైపోయాయి. భారతీయ వాణిజ్య విమాన చోదకుల సంఘానికీ ఈ సమాజానికు, విమాన సంస్థ యాజమాన్యం, విమాన ప్రయాణికులతో గొడవలు పిరంభమైనవి. యాజమాన్యం వారు గాయపడ్డ వారయ కుల్లా సుఖం పెడుతున్నారు. విమాన ప్రయాణాలు విక్షిత వేళల్లో జరగకపోతే అందుకు విమానాన్ని నడిపే సిబ్బంది మధ్య తగాలు వుండటమే పూర్తిగా కారణమని విమాన ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

ఐ. ఏ. సి.లో ఈ గొడవలు తలెత్తడానికి విమాన చోదకులు, హెలికాప్టర్ల మధ్య తగువులాటలు మాత్రమే కారణంకాదు. విమాన చోదకులు ఆజ్ఞాపిస్తే ఆ ఆజ్ఞలు ఈ పాటించడానికి హెలికాప్టర్లకు లుప్తం లేకపోవడం, తత్ఫలితంగా ఉత్పరులు లగువులాడకోవటం జరుగుతున్నాయి. ఐ. ఏ. సి.లోని గొడవలు ఈ తగువులు పుట్టుకకే కారణాలు అంటే ఇటీవ సంఘటనలు విశ్లేషణం చేయమని చెప్పటం కాదు. ఈ సంఘటనలను పూర్తి దర్యాప్తు జరిపించి వీరన్నలకు శిక్ష విధించాల్సిందే. కాని ఇదొక్కటే చాలదు. విమాన సంస్థకు అకుంఠితమైన జవాబుదారీతనం గల వ్యక్తి ఈ సంఘటనలు చిన్నవి మాత్రమే. ఈ వ్యాధి లోతుగా వేళ్ళు తన్నుకుని వున్నది. ఇది విస్తృతంగా వ్యాపించి వున్నది. సిబ్బందిలో క్రమశిక్షణారాహిత్యం ఏర్పడి వున్నదంటే అందుకు మూలకారణం ఒకటే వున్నది. 1953 సంవత్సరానికి ముందు పేర్లేరు సంస్థలు విమానాలను నడుపుతుండేది. 1953లో వీటిని విలీనం చేసి జాతీయ సంస్థను ఏర్పాటు చేశారు. ఈ విలీనం అస్తవ్యస్తంగా జరిగింది. ఉద్యోగులంగా ఏర్పడిన సిబ్బందికి క్రమశిక్షణారాహిత్యానికి మూలకారణం. జాతీయకరణ జరగేముందు విమాన సంస్థలలో దాదాపు అన్ని తమ అధికారుల హోదాలను, సంస్థల పరిపాలను ఎక్కువ వేలు కట్టడం జరిగింది. ఈ రెండు అంశాలతో ఐ ఏ. సి. నలిగిపోయింది. ఐ. ఏ. సి. యాజమాన్య వర్గంలో క్రమశిక్షణారాహిత్యం వున్నదంటే అందుకు పైస్థాయిలోనే అమర్యాద పుండటం దానికి తోడు కార్యనిర్వాహకులలో మంచి పాలన వున్నవారికి, ఇతర ఉద్యోగులకు మధ్య కోపాలు వుండటం చాలావరకు కారణం.

అయితే యాజమాన్య వర్గంలో క్రమశిక్షణారాహిత్యం వున్నట్టు తైటపెట్టే ప్రత్యేక సంఘటనేదీ ఇంతవరకు జరుగలేదు. అందుకు కారణం ఏమంటంటే అట్టి వారు శ్రేణిలోని వారంతా విరాళా విన్యాసాలకు అలవాటుపడి పోయారు. వారు విరాళను మామూలు అంశంగా చూసే దోరణిలో వున్నారు. పౌరశాఖలోని ఉద్యోగులు పలువురు తమ ఉద్యోగాలను ఎంత నిర్లక్ష్యంగా, విరుత్సాహంగా చేస్తారో వీరు కూడా అంతటి నిర్లక్ష్యం, విరుత్సాహాలతో ఏమి చేస్తారు. విమాన సంస్థలో నానాటికీ అంతర్విభాగ పరిపాలన మెట్టుపైపోతున్నది. విమానాలు నడిపేది శతమంగ్ర ఒక్కటే కాబట్టి ఎటువంటి తోటపాట్లు వున్నా ప్రయాణికులు రాక ఏంచేస్తారు అనే దోరణితో ఇది పనిపోతు న్నది. ఇటీవల జాతీయ పౌరశ్రామిక నిదాన సంఘం కార్యక్రమం శ్రీ బన్‌సోస్లా ఈ విషయాన్ని వుదహరించారు.

యాజమాన్య వర్గంలోని వారికి భిన్నంగా విమాన సిబ్బంది, సంస్థ చెప్పిన దానిని కచ్చితంగా తిరగడానికి, సంస్థ చెప్పిన దానిని కచ్చితంగా నడపడానికి ఎప్పుడు ఎటువంటి అవకాశం వచ్చినా దానిని వదిలి పెట్టడంలేదు. ముఖ్యంగా ఈ వర్గంలో కొన్నాళ్ళు వగవుప్పూరాలు విమాన చోదకులు. వీరికి భారీగా వాణిజ్య విమాన చోదకుల సంఘం (ఇ. పి. పి. ఏ.)అనే గట్టి సమాజం వున్నది. ఈసమాజం ఢిల్లీ జలోపాల్ అన్నట్టుగా కార్యనిర్వాహక చోదకులు, యంత్రసామగ్రి, ఆదేశాల విమాన చోదకులు, చిన్నవారు సైతం కార్యనిర్వాహక చోదకులలో కొందరికి విమానాన్ని నడిపించటంలో సహకారం లేదని తీవ్రంగా

శ్రీ ఎన్. ఎస్. ముత్తన

నమ్మస్తారు. విమానయానానికి సంబంధించిన అన్ని శాఖలలో పౌరవిమానశాఖ డైరెక్టరు/జనరల్ గారు ప్రయాణాలు నిలిపివేయటం పోయినట్టు కనబడుతుంతో విమాన చోదకులలో అసంతృప్తి మరికొంత పెరిగిపోయింది.

1963 జూన్‌లో ఫైలర్ డకోటా విమానం ఒకటి హెలికాప్టరు ప్రయాణానికి లోనై కూలిపోయింది. ఈ సంఘటనపై శ్రీ బన్‌సోస్లా తన నివేదికలో యిలా పేర్కొన్నారు: "ఆటోపైలట్ సరిగా పనిచేయక ఇబ్బందులు కలుగుతున్నట్టు నివేదించుకోవటం వల్ల నివేదించబడిన ఏని జరగకున్నట్టు పౌర విమానశాఖ డైరెక్టరు జనరల్‌కు తెలుసని ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ బుల్లర్ చెప్పుకున్నారు. విమాన చోదకులు ఆటోపైలట్‌ను వుపయోగిస్తున్నట్టు, దాన్ని వుపయోగించటం నిషిద్ధం అని వ్రాయబడి వున్న లట్టను వారు లక్ష్యపెట్టరాదని తమకు తెలుసునని అయన అన్నారు. ఈ పరిస్థితులలో డైరెక్టరుజనరల్ ఈ ఏర్పాటులో ఏవిధమైన సత్యాన్ని ఎందుకు తీసుకోలేదు? ఐ. ఏ. సి. విమానాలు ఒకటి రెండే ముందు వాటిని తగిన చేయాలనికని ఆటోపైలట్‌ను ఎంతమాత్రం పని చేయించరాదని గట్టిగా హెచ్చరించి కని ఉండవలసి వచ్చేదా అదేశం యివ్వలేదు!

ఈ నివేదికలోనే ఆయన ఇంకా యిలా అన్నారు: "పౌరవిమానశాఖ డైరెక్టర్ కొంత అశ్రద్ధను, ఉదాసీన వైఖరిని చూపించలేదని చెప్పుకోలేం. ఆటోపైలట్ నివేదికకు సంబంధించిన లట్టను గూర్చి ఎ. ఏ. ఏ. తన ఆదేశం అందిన పదిహేను రోజుల్లో పుస్తకాలను జారీ చేయాలని ఆదేశించినా అందుకు సిద్ధపడి పైగా పట్టింది. ఆటోపైలట్ సమస్య విషయంలో వ్యవహరించిన తీరు విమాన చోదకులకు కాని పౌరవిమానశాఖ డైరెక్టరు జనరల్‌కు విమానం ప్రమాదం సంభవించలేదు. ఏ. ఏ. ఏ. నుండి వచ్చిన బదిలీ విమాన చోదకులకు సంపటం, అందులో ఆటోపైలట్‌ను వుపయోగించవద్దనే అర్థాన్ని ధ్వనింప చేయటం, ఆతర్వాత ఆటోపైలట్‌ను వాడటం నిషిద్ధం అని వ్రాయబడి వున్నట్టు ఎలా వుండవస్తుంది ఈవిధమైన అస్పష్టత అంతా విమానాలు నడిపే సిబ్బందిని కల్గించటంలేదు. ఇది దాదాపుగా విమాన చోదకులు ఈ నిషేధాన్ని చాలా తరచుగా వుల్లంఘిస్తూ ఆటోపైలట్‌నే వుపయోగిస్తూ వచ్చారు. ఈ పరిస్థితి పౌరవిమానశాఖ డైరెక్టరు జనరల్ దృష్టికి వచ్చి వుండదు. ఎందుకంటే ఆటోపైలట్ సరిగా పనిచేయటం లేదంటూ చోదకులు తరచుగా నివేదించుకుంటూనే వున్నారు. విమాన ప్రయాణికులు సురక్షితంగా వుండేట్లు చూడటానికి తాము చేయగలిగినదంతా చేయటం విమాన చోదకుల విధి. వీరు తమ విద్యుక్తధర్మాలను సమంచితంగా, శ్రద్ధగా చేస్తున్నారో లేదో చూడటం పౌర విమానశాఖ డైరెక్టరుజనరల్ విధి."

అప్పటి నుండి ఈ డైరెక్టరుజనరల్ స్వాతంత్ర్యాన్ని కొంత అరికట్టినట్టు కనబడుతున్నది. ఇప్పుడు ఐ. ఏ. సి. అధ్యక్షుడే రవాణా మంత్రిత్వశాఖ కార్యదర్శిగా కూడా వున్నారు. ఈ కార్యదర్శి సాధారణ అజ్ఞాయిషీ శ్రేణిని డైరెక్టరు జనరల్ పని చేస్తారు. ఉదాహరణకు విమానయానానికి సంబంధించిన నియమాల నడుపరించి వ్యవస్థపరం మంది బయట్పడే విమానం ప్రయాణం చేయడానికి మాటికి మారుపాళ్ళు తగినదిగా వుండాలి. అంటే విమానానికి ఎటువంటి లోపం ఏర్పడరాదు. విమానానికి ఇబ్బంది కలుగరాదు. కాని కార్యాచరణలో కొంత సంఖ్యలో లోపాలు ఏర్పడటానికి వచ్చుకుంటారు. కాని దీనికి ఒక పరిపాలి వుండాలి. ఈ పరిపాలిని ఒక్కడైరెక్టర్‌జనరల్ మాత్రమే తన విజ్ఞతనను పూర్తిగా వుపయోగించి విధించగలరు.

విమాన చోదకుల పనితీరుకు ఎల్లవేళలా బాగుండటం లేదంటే అందుకు కారణం డైరెక్టర్‌జనరల్, యాజమాన్య వర్గం వారిని కప్పేసుకుంటటమే. ఇందుకు ఒక వుదాహరణ వున్నది. 1965 ఆగస్టు ఆఖరులో ఈ సంఘటన జరిగింది. నాగపూర్ నుండి ఢిల్లీకి వెళ్ళవున్న వైకౌంట్ విమానాన్ని ఇంధనాన్ని నింపుకోవటానికి సొకర్యాలేని భోపాల్‌కు మళ్ళించారు. అందువల్ల ఢిల్లీ నుండి మరొక విమానంలో ఇంధనాన్ని మోసుకుపోవలసి వచ్చింది. విమానం ద్వారా ఇంధనాన్ని చేరవేసే విషయంలో ఐ. సి. ఏ. ఒ. కొన్ని నియమాలను ఏర్పాటు చేసింది. ఐ. సి. ఏ. ఏ. వీటికి ఆక్షేపణలు తెల్పింది. అందువల్ల ఇద్దరు కార్యనిర్వాహక చోదకులు సరో వైకౌంట్ విమానంలో పైలట్‌లు పట్నాల నుండి దిల్లీలో ఇంధనాన్ని తీసుకు వెళ్ళారు. శుభదినం ఐ. సి. ఏ. ఒ. విధించిన నిబంధనలను, భారత విమాన నియమాలను పుల్లంఘించటం తరచు జరుగుతూనే వున్నది. దీనిలో విమాన చోదకులో అధిక సంఖ్యాకులు నియమాల పుస్తకంలో వ్రాయబడి వున్న నియమాలను పాటిస్తా లన్నా, అవిధంగా యాజమాన్యవర్గం ఎటువంటి నిర్ణయం తీసుకున్నా ప్రశ్నించటం ప్రారంభించారు.

ఐ. ఏ. సి. యంత్రసామగ్రి పరికరాలకు సంబంధించిన విధానం కూడా సంప్రదాయ సిద్ధమైనదిగా లేదు. విమాన సంస్థ వైకౌంట్లను కొన్నప్పుడు అవసరంలేని లనేక అనుబంధ వస్తువులను కూడా కొన్నది. ఇది డ్రిప్ టికార్డర్లు, ఎస్ట్రా కంపెనులు (వ్రయిలరు ప్రపంచ సంగ్రామం నాటివి), డబుల్ కెక్ టాంట్లు ఇవి లేకపోయినా పని జరుగుతుంది. స్పేర్గా కొద్ది దూరానికి ఈ సాధనాలు అధారపడగలిగినవి కావు. అన్నిటి కన్నా ముఖ్యమైన రాడార్‌ను ఐ. ఏ. సి. కొనలేదు. రాడార్ పని కరాన్ని కొనాలంటూ ఐ. సి. ఏ. ఐ. ఆందోళన చేసింది. కాని ఒక సంఘటన జరగేదాకా వీరి ఆందోళనను ఎవరూ లెక్కపెట్టలేదు. 1960 లో కరాచీ నుండి ఢిల్లీకి వస్తూ ఒక వైకౌంట్ విమానం పడగల్ల వాలో చిక్కుకుంది. విమానం తుక్కుతుక్కు అయిపోయింది. ఎలాగైతేనేం ఢిల్లీ చేరుకున్నది. ఆ విమాన చోదకునికి 'ఎలోక్ వక్రసు' యిచ్చి గౌరవించారు. విమానాన్ని మరమ్మతుల కోసం ఇంగ్లండు పంపించారు. కాని 1963 సంవత్సరం వరకు వైకౌంట్లకు రాడార్ పరికరాన్ని అమర్చలేదు. ఇప్పుడు డ్రిప్ టికార్డర్లు, డబుల్ కెక్ టాంట్, ఎస్ట్రా కంపెనులు పనిలేకుండా పడివున్నాయి.

యంత్రపరికరాల విషయంలో ఏ. సి. ఇంత తెలివితక్కువగా ప్రవర్తించటంతో విమాన చోదకులకు యాజమాన్య వర్గంలో విశ్వాసం హరించుకుపోయింది. ఇది ముఖ్యంగా కారవెల్ల విషయంలో నిజం. ఈ విమానాలకు లోపించిన వస్తువుల జాబితా దీర్ఘంగా వున్నది. విడిభాగాలు లేకపోవటం వల్ల ఈ వస్తువులు కొనబడి వున్నాయి. ప్రభుత్వం కొద్దికొద్దిగా విదేశీ ద్రవ్యాన్ని విడుదల చేస్తున్నది. కారవెల్ల పరిస్థితిని ప్రభుత్వం అనుపరిస్తున్న శత్రుధోరణం కొంతవరకు కారణం. విదేశీ ద్రవ్యం పరిగా లభించకపోవటంవల్ల విడిభాగాల కొరత అర్థమవుతుంది. ఐ. ఏ. సి. తనవాటాలుంచుకుని వస్తున్నది. ధైర్యం చిక్కబట్టి అర్థిస్తే పరికి ఉపకరణాలు పెట్టే షరతులు మారిపోతున్నాయి. ఒక్కోసారి కారవెల్ ప్రయాణాన్ని మరొకటి వచ్చి, అందులో నుండి కావలసిన భాగాన్ని తీసి ఈ కారవెల్‌కు అమర్చుకునే ఎరుకు లభిస్తుంటాయి వస్తున్నది.

కారవెల్ విమానాల రాకపోకలలో అలస్యం జరగటానికి మరొక పెద్ద కారణం వున్నది. వాటి రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లు, షెడ్యూలింగు చెప్పుకో లగినట్లుగా లేదు. సేవాశాఖ వున్నప్పుడు ప్రయాణికులు దిగడము, తిరిగి మరలకు బయలుదేరడము మొదలైన పనులు కేవలం తగినంత వ్యవధి వుండటంలేదు. మరి యా కారవెల్‌లను ఉపయోగించటంలో లోపం మిమన్నా వున్నదా లంటే అది మీరా జన్యంకాదు. ప్రపంచంలో ఏ యితర దేశంలోను ప్రయాణ సౌకర్యాలు ఇంత మన్నిక మీరుపయోగించలేదు. వేళ మీద దిగే సమయంలో సరో లోపాలు 16 గంటల చొప్పున పని పని చేశాయి. వీటిని సరిగా వుపయోగించే విధానం లేదా మైంటెనెన్సు వున్న కాలం లోపాలు తాలుగుగుంటలు వుండవు. విమానాలు సరో వున్నదీ లేదీ చూచ్చాడానికి, మిమన్నా లోపాలు వుంటే సరిచేయడానికి ఆ వ్యవధి చాలదు. ఇవన్నీ పనిని రేపు తిరిగి ఆ విమానం వ్యవహరించడం చాలా అవసరం.

పని చేయాలంటే ఇవి అన్నీ సరిగా జరగాల్సిందే కదా! ఇప్పుడు ఈ వాల్గగంటలలోను ఆ పనులన్నీ పూర్తిగా కావు. అందువల్ల షెడ్యూలులో రోజూ మార్పులు జరగడం పరిపాటి అయిపోయింది. ఇప్పుడు విమానాల ఉపయోగం తగ్గి సమయాన్ని లగ్గించడంవల్ల షెడ్యూలులు స్థిమితపడలేదు.

కారవెల్‌కు సంబంధించిన పంగనులు పెద్దగా చెప్పుకో లగినట్లు లేవు. ఏ ఒక్క రోజునన్నా తీసుకుని ఆరోజున ఏరకం విమానం ప్రయాణం చేస్తుందో తెలుసుకోవలంటే సాధ్యంకాదు. అది పైలట్లకు తెలుసును, ప్రయాణికులకు తెలియదు. ఫిబ్రవరి 21వ తారీఖు బొంబాయి—భోపాల్—నాగపూర్ల మధ్య కొత్తగా విమానాలు వేశారు. ఆరోజున ఆ ప్రయాణం వెకౌంట్‌తో ప్రారంభం అవుతుందని, కాని డకోటాతో అది జరిగింది. మనకు వున్న విమానాల సంఖ్యను పెంచేసి గాని, యూనియన సమస్యలు పర్యవసానం కావు. అదేవిధంగా విమానాలను నడిపేవారి సంఖ్యను అదగా పైలట్ల సంఖ్యను కూడా పెంచలి. ఇప్పుడు అదిరాబాదిరా పైలట్లకు శిక్షణ ఇస్తున్నారు. ఇందువల్ల సంఖ్య పెరగవచ్చు కాని, నాణ్యం పెరగదు.

ఈ అన్నింటివల్లను తేలుతున్న విషయం ఇది. ఐ. ఏ. సి. పరిపాలనా వ్యవహారం బాగా సంస్కరించవలసి. ఇందుకుగాను ముందు ఐ. ఏ. సి. యొక్క స్వయం పాలనాధికారాన్ని పరిరక్షించాలి. అంటలో సివిల్ ఉద్యోగులకు, రవాణాశాఖ అధికారులకు స్థానం వుండకూడదు. 1953నుంచి యీ కార్పొరేషన్ అధ్యక్షులుగా ఐదుగురు పని చేశారు. 1957 దాకా ఈ అధ్యక్షుడే జనరల్ మేనేజరుగా కూడా వుండేవాడు. 1957, 1962ల మధ్య ఎయిర్ మార్షల్ పి. సి. లాల్ జనరల్ మేనేజరుగా పని చేశారు. ఆరోజుల్లో ఐ. ఏ. సి. జీవితంలో వర్ధనీయాలు. ఆయన ఐ. ఏ. ఎస్.లోకి వెళ్లిపోయారు. ఆనిమిట ఇద్దరు జనరల్ మేనేజర్లు గా చేయడం, వారిని వెంట వెంటనే పంపివేయడం ఇటువంటి పనుల వలన కార్పొరేషన్‌కు ఎటువంటి మేలుగాని జరగలేదు. ఆ వచ్చిన వారికి ఐ. ఏ. సి. సమస్యలు ఏమిటో అర్థం కాకముందే వారిని అక్కడి నుంచి తప్పించడం వలన వారు ఏమీ చేయలేక పోయారు. ఇప్పుడు శ్రీ పంజీవరెడ్డి ఐ. ఏ. సి.ని దాని కార్మిక మీద అది నిలబడేట్లు చేయవలసి వుంది. ఇది తేలిక పనికాదు. ఒక పైలట్‌ను అక్కడ, ఒక హెలికాప్టరు ఇక్కడ క్రమశిక్షణకు లోనుచేసినంత మాత్రం చేత సర్దుబాటు అయిపోయే వ్యవహారంకాదు ఇది.

("స్టేట్స్ మన్ ఇండియా" సౌజన్యంతో)

గినీ సరిహద్దుకు ఐవరీకోస్టు సేనల తరలింపు

అబిడ్‌జాన్, (ఐవరీకోస్టు). మార్చి 18. ఐవరీకోస్టుతో పాటు ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రుమా ఎన్నికయిన ఐవరీకోస్టు గినీల మధ్య ఉద్రిక్తత పెరగడంతో ఐవరీకోస్టు తన గినీ సరిహద్దుకు సేనలను తరలించింది.

ఐవరీకోస్టు భూభాగం గుండా ఘనా వెళ్ళబోవడం లేదు. అందువల్ల ప్రభుత్వం నాన్-టాక్సు ఆదాయము అధికంగా పెంచుకోడానికి ప్రయత్నించాలి పైల్వేల నుంచి లాభాలు సేకరించే రంగంలో పరిశ్రమలు మొదలైన వాటివలన కూడా ప్రభుత్వం తన జనరల్ ఆదాయానికి వాటాలు అధికంగా లభ్యం అయ్యేట్లు చూచుకోవాలి అన్నింటికీ మించి ప్రభుత్వం ఖర్చులను తగ్గించుకొని డబ్బు పొదుపు అయ్యేట్లు చూచుకోవాలి ఇట్లా తన బాధ్యతను నిర్వహించుకుంటూ అభివృద్ధిగా పన్నులు విధిస్తూ ఉంటే అది దేశం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణం పెరగడానికి అవరోధం అవుతుంది.

ఘనా కొత్త ప్రభుత్వానికి రష్యా గుర్తింపు

ఘనా కొత్త ప్రభుత్వాన్ని సోవియెట్ యూనియన్ గుర్తించినట్టు క్రెంలో విన్న ఒక ప్రకటన వెలువడింది.

—:o:—

లారీకిందపడి ఒక వ్యక్తి మృతి

తణుకులో దుస్సంఘటన

తణుకు, మార్చి 18: శుక్రవారం మెయిన్ రోడ్డుపైన బస్టాండు యేరియా లనే కార్మికుడు పైకిలుపైన, 6 వ లేదీరాత్రి ఇంటికి వెళ్ళుచుండగా లారీకిందపడడం క్రింద పడిపోవడం జరిగింది. తలకు అస్పత్రిలో ప్రథమచికిత్సలో, ఏలూరు ఆస్పత్రికి పంపగా 8 వ తేదీ ఉదయం చనిపోయినట్లు తెలియవచ్చింది. ఈ సందర్భంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. హనుమంతరావు పి. ఎస్. ఐ. శ్రీ పి. సత్యనారాయణ సమక్షంలో లారీడ్రైవరును అదుపులోనికి తీసుకున్నారు. (వ్య. వి.)

మోటారు సైకిళ్ళు ఢీ

ఇద్దరు మృతి

ఏలూరు, మార్చి 18: ఆదివారం ఉదయం 7 గంటలకు ఏలూరు నుండి పెదపాడు వెళ్ళే మోటారు సైకిళ్ళు ఢీకొనడం వలన ఇద్దరు మృతి చెందారు. మృతులు పెదపాడు గ్రామానికి చెందిన వారుగా తెలియవచ్చింది. (వ్య. వి.)

లేఖలు

పంజాబీ సుబా వ్యవహారం

అయ్యా,

ప్రస్తుతం పంజాబులో 20 జిల్లాలు వున్నవి. కాశ్మీరుసులనుకుని వున్న, కాంగ్రా, కులు, లాహౌల్, స్పితి లనే వాలును పర్వత ప్రాంతపు ఉత్తర పంజాబుజిల్లాలలో "పంజాబీ" భాష మాట్లాడే ప్రజలు లేరనే చెప్పవచ్చు. ఉదాహరణగా ఢిల్లీని అనుకుని వున్న రోహాక్, "గుర్గాంవ్", "మహేందర్‌గర్", "గుర్గావ్" అనే మూడు దక్షిణ పంజాబుజిల్లాలలోకూడా పంజాబీ మాట్లాడభాషగా కలవారు కనబడరు. "హిస్సార్", "కర్నాల్," "అంబాలా" జిల్లాలలో 20 శాతం "పంజాబీ" మాట్లాడభాషగా కలవారు, మిగిలిన 80 శాతం హిందీ మాట

ఫ్యాంటెధంల

వ్యవసాయ వస్తువులు

విజయవాడ, మార్చి 1[illegible] విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర 17—3—66 నాడు అందజేసిన ఉత్పత్తి దారులమండి కొనుగోలుచేయు టోకుధరల (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220పౌండ్ల పౌనులు).

ధాన్యం

	75 కి.	100 కి
నంబరు :		
విజయవాడ	రు. 35.25	47.00
కాకినాడ	35.25	4[illegible].00
చిత్తూరు	—	—
అక్కులు :		
విజయవాడ	29.25	39.00
తాడేపల్లిగూడెం	29.25	39.00
కాకినాడ	2[illegible].2[illegible]	3[illegible].0[illegible]
అముదాలవలస	29.25	39.00
వన్నుకృష్ణ కాటుకలు :		
తాడేపల్లిగూడెం	32.25	43.00
వన్నాలు :		
అముదాలవలస	32.25	43.00
మొలకొలుకులు :		
నెల్లూరు	35.25	47.00

మిల్లుబియ్యం

నంబర్లు :	100 కి.
విజయవాడ	76.02
కాకినాడ	76.02
అక్కులు :	
విజయవాడ	63.45
తాడేపల్లిగూడెం	63.45
కాకినాడ	63.45
అముదాలవలస	63.45
వన్నుకృష్ణ కాటుకలు :	
తాడేపల్లిగూడెం	69.73
నంబర్లు : చిత్తూరు	—
వన్నాలు : అముదాలవలస	69.73
మొలకొలుకులు : నెల్లూరు	76.02

పేరుశనగ

కాయలు : విజయవాడ	121.73
నంద్యాల	—
ఆదోని	131.87
విజయనగరం	12[illegible].66
వన్నులు : విజయవాడ	1[illegible].5
నంద్యాల	—
ఆదోని	17[illegible].00
విజయనగరం	18[illegible].0[illegible]
మానె : విజయవాడ	366. 0
నంద్యాల	—
ఆదోని	36[illegible].00
విజయనగరం	373.33

అపరాలు

కందులు విజయవాడ	7[illegible].00
గుంటూరు	—
[illegible]	—
[illegible]పర్పులు విజయవాడ	75.00
[illegible]లు బొబ్బరు	
[illegible] అలసంద	6.5[illegible]
[illegible] నిలువ విజయవాడ పాతవి	8.00
[illegible]డుద కొత్తవి	8 00
[illegible]రు	—
[illegible]వలస	78 00
[illegible]నగలు : విజయవాడ	122.22

జొన్నలు

అనంతపురం	తెలవి	—
నంద్యాల	పచ్చవి	—

బెల్లం

హిందూపురం	మొదటిరకం	81.00
	మూడవరకం	50.00
చిత్తూరు :	మొదటిరకం	—
	మూడవరకం	43.00

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్‌రకం	6 3.89
	దేశవాళి	61.3
	బద్దలు	52..1
	ముక్కలు	4[illegible]9.02

మిర్చి

గుంటూరు	జి. 2. ఒకటవరకం	—
	జి. రెండు 2వ రకం	—
	జి. 2. చర్మరకం	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరుల్	—	—

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ :	2[illegible].00	[illegible]0.00
రాజమండ్రి :	200.00	300.00
పాలకొల్లు :	—	—

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	—
	కొమ్ములు	—
	దుంపలు	-
కడపలో	కొమ్ములు	98. 0
	దుంపలు	[illegible]0.00

జనపనార

విజయనగరం	మొదటిరకం	123.24
	రెండవరకం	117.89
	మూడవరకం	112.53
అమదాలవలసలో	మొదటిరకం	118.0[illegible]
	రెండవరకం	115.33
	మూడవరకం	110.00

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మార్చి 18

వెండి కిలోగ్రాం	రు. 363—0[illegible]
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 3—65

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద విల్లరగా 100కిలో	[illegible]

ప్రజాపాతకార్యాలకు రాజీప్రసక్తి లేదు

రోడ్డురవాణాసంస్థ ఆస్తులపై చేసే ఆరోపణలకు వి. బి. జుజుబి

(స్వకీయ విలేఖరి)

నరసాపురం, మార్చి 18 : తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట, అమలాపురం, రాజోలు తాలూకాలమండి ప్రతిరోజూ వేలాది ప్రయాణికులు నాగార్జునసాగర్, భద్రాచలం, అన్నవరం, విశాఖపట్నం పట్టణాలకు ఈ పట్టణం నుండి నేరుగా పోవుగ ప్రయాణాలు జరుపుటకు ఇచ్చటనుండి దూరప్రయాణాలు చేసేందుకు సదుపాయంగా 'లాంగ్ రూట్', బస్సులు నడుపవలసిందిని రోడ్ రవాణాశాఖ అధ్యక్షుడు శ్రీ వల్లూరి బసవరాజు ఈ నెల 13వ తేదీన ఇచ్చటకు విచ్చేసిన సందర్భంలో జరిగిన పౌర సన్మాన సభలో స్థానిక పురపాలక అధ్యక్షుడు శ్రీ కురిశేటి రామకృష్ణమూర్తి కోరారు. శాసనసభ్యులు శ్రీ పరకాల శేషావతారం, శ్రీ కురిశేటి రామకృష్ణమూర్తిగారలు (శ్రీ రాజగారికి డిపో పరిసర ప్రాంతాలు చూపించారు.

స్థానిక ఆర్.టి.సి. ఉద్యోగులు, కార్మికులు శ్రీ రాజకు ఘనంగా స్వాగతం ఇచ్చారు.

పురపాలకసంఘం జరిపిన సన్మాన సభలో అధ్యక్షుడు శ్రీ రామకృష్ణమూర్తి మాట్లాడుతూ, చిన్న రూట్లను ప్రైవేటు యాజమాన్యానికి అప్పజెప్పినందున దూరప్రయాణ బస్సులపై ప్రయాణికులకు సదుపాయములు చేపట్టుటకుగాను కార్పొరేషన్‌కు సంబంధించినవారిని నియమించవలసినదని కోరారు.

శ్రీ వర్చినీడి సూర్యనారాయణ శ్రీ రాజకు సన్మానపత్రం సమర్పించారు.

ప్రయాణికులకు అవసరమైన సదుపాయములు, గౌరవ మర్యాదలు బస్సు కండక్టర్లు, డ్రైవర్లు ఇచ్చుటట్లుగా చూడవలసిందిని శ్రీ కామన సత్యనారాయణ కోరారు.

రోడ్డు రవాణా సంస్థకు శ్రీ రాజ చేస్తున్న సేవను, శాసనసభ్యుడు శ్రీ శేషావతారం ప్రస్తుతించారు.

శ్రీ బసవరాజ మాట్లాడుతూ ఇలా అన్నారు :

మన సమాజంలో ఉన్న లోపాలు, అనారోగ్యం మన అందరికీ తెలుసు. వాటిని నివారించేటందుకు మార్గాలు అన్వేషించాలి. వాస్తవిక విషయాలు మనం చూడలేకపోతున్నాము. రాజకీయ నాయకులు, సామాన్య ప్రజల్లో రోడ్డు రవాణా సంస్థవల్ల చాలా నష్టం వస్తోందని ఆందోళన వెలిబుచ్చుతున్నారు. మరల ప్రైవేటు యజమాన్యానికి అప్పజెప్పవలసిన పరిస్థితి వస్తున్నాయి. సలహాలు ఇచ్చినందుకు వారి కృతజ్ఞత. కానివారిని ప్రజాసేవా కార్యక్రమాలు జరిపాలని అని ప్రశ్నిస్తున్నాను. ఏ సంస్థ నిర్వహణ అయినా బాధ్యతలు పెరుగుతున్నకొద్దీ విమర్శలు పెరుగుతూ ఉంటాయి. ఆ విమర్శల ప్రజల భవిష్యత్తుకు, నిర్వాహకుల ఉత్సాహానికి ఉపకరించాలి. కేవలం దుష్ప్రచారమటకోసమే అంటే మనం ఒప్పుకోము.

"దూర ప్రయాణ బస్సులను, హైదరాబాద్‌వంటి నగరాలలోను ప్రైవేటు యాజమాన్యమునకు నిర్వహణ ఇచ్చిన కొన్ని లక్షలు నష్టము రాగలదు. భారీ పెట్టుబడులు పెట్టి నిర్వహించాలంటే తాతా, బిర్లా, సుందరమ్ వంటి పెద్ద సంస్థలవారికి అప్పజెప్పాలి. వారు లాభాలుకోసమే వ్యాపారం చేస్తారు. అది ప్రజాస్వామ్యంకాదు. ఈ సంస్థలో 15 వేల మందికి జీవనోపాధికి ఆధారాలు కల్పించబడింది. కార్మికులను దండించి హింసించి మార్పు తీసుకొనిరాలేము. మానవిమైన మార్పు వారిలో తేవాలి అని రాజ అన్నారు.

ఎక్కువ విద్యార్థులు, మరీ యువకులు కండక్టరు పదవికి అర్హులని తెలుపుతూ మెట్రిక్యులేషన్ అప్పీ [illegible] 25 సం.లు పైబడ్డవారు కండక్టర్లుగా నియమించబడ్డ బాధ్యతలు తెలిసికొన్నవారై తమ ఉద్యోగాన్ని విలువతోను, గౌరవంతోను నిర్వహించగలరని అన్నారు.

ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలను సమకూర్చుటంలో ప్రజాసంస్థలు, సమితులు, పంచాయితీబోర్డువారలుకూడ కార్పొరేషన్‌తో సహకరించవలసినదని శ్రీ రాజ కోరారు.

పశ్చిమగోదావరిజిల్లాలోఅన్నిడిపోలకంటేనరసాపురం డిపో చాలా లాభదాయకంగా ఉన్నదని తెలుపుతూ డిపో అభివృద్ధికి ప్రయాణ సౌకర్యాలు కల్గించేందుకు అధికరాలు ఇస్తూ డిపో నిర్వహణకు మేనేజరును త్వరలో నియమిస్తామని శ్రీ రాజ తెలుపుతారు.

శ్రీ రామకృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు.

తోళ్ల ఉత్పత్తి విక్రయ సహకార సంఘం

కృష్ణాజిల్లా సంఘం ఏర్పాటుకు అంతరాయం

విజయవాడ మార్చి 17 : ఆంధ్రప్రదేశ్ 'లెదర్‌బోర్డు' వారు శాంక్షన్ చేసిన నాలుగు సంఘాలలో ఒకటైన కృష్ణాజిల్లా తోళ్ల ఉత్పత్తి విక్రయ సంఘం స్థాపనకు కృష్ణాజిల్లా కార్మికులలోని ఆగ్రహ మలంగా [illegible] ఏర్పడినట్లు తెలుస్తోంది.

శ్రీ పైడిముక్కల కనకయ్య చీఫ్ ప్రమోటరుగా కొంతమంది శ్రీ [illegible] చీఫ్ ప్రమోటరుగా మరికొందరు కార్మికులు కృష్ణాజిల్లా తోళ్ల ఉత్పత్తి విక్రయసంఘం ఏర్పాటు చేస్తూ [illegible] జిల్లాలో చేయుటకు సమతిం వలందిగా కోరుతూ పరిశ్రమల వాణిజ్యశాఖ డిప్యూటీ డైరెక్టరుగారికి రాసిన లేఖ అందినట్లు తెలుస్తున్నది.

"తోళ్ల ఉత్పత్తి విక్రయ సహకార సంఘం, విజయవాడ" అను పేరుతో ఒక సంఘాన్ని రిజిస్టరు చేయడానికి ఈ దయం ఇక్కడ ఆంధ్రరత్న భవనంలో సమావేశమైన చర్మకారులు తీర్మానించారు. కృష్ణాజిల్లాకంతటికి సంబంధించిన ఈ సంఘ స్థాపనకు ఈ దయం సుమారు 500 మంది ఆంధ్రరత్న భవనములో సమావేశమైనారు. "ఆంధ్రప్రదేశ్ లెదర్ బోర్డు" అధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్యకూడా ఈ సమావేశానికి హాజరైనారు. పరిశ్రమల వాణిజ్యశాఖ ఉద్యోగులుకూడా ఒకరిద్దరు హాజరైనారు.

అంబాజీపేట లో [illegible] సమావేశం జరిగి శ్రీ అప్పికట్ల జోసెఫ్ చీఫ్ ప్రమోటర్‌గా నిర్ణయించు [illegible] తెసి [illegible]

ప్రతి జిల్లాకు ఇటువంటి సంఘం ఒకటి ఉండాలని లెదర్ బోర్డు సంకల్పించి ఇటీవల నాలుగుబోర్డులను మాత్రం శాంక్షన్‌చేశారు.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో ఒక్కొక్కటి, ఏలూరులో ఒక్కటి [illegible] ఒకటిగా ఈ సంఘ [illegible] నిర్వహించ బడుతాయి. హైదరాబాద్ సికిందరాబాద్‌నగరాలలో ఇప్పటికే ఇటువంటి సంస్థలు ఏర్పడ్డాయి.

ఈ సంఘ సభ్యులు, ప్రవేశ రుసుము క్రింద 1 రూపాయి, [illegible]రు ధనంక్రింద రు. 10లు కట్టాల్సి ఉంది. ఇలా ప్రవేశ రుసుము, రుధనము కట్టి సభ్యులుగా చేరినవారందరు కలసి ఒక ముఖ్య ప్రణాళిక నిర్ణయించుకోవలసి ఉంది.

భారత, పాకిస్తాన్ లకు సైనిక సహాయం

పునరుద్ధరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అమెరికా పకటన

భారత్, పాకిస్తానులకు సైనిక సహాయాన్ని పునరుద్ధరించే

వాషింగ్టన్, మార్చి 18

విషయమైఇంకాఎలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఇక్కడి ప్రకటించారు

విదేశాలకు సహాయం కోసం 240 కోట్ల డాలర్లన, జర్మనీ ఒకటవ తారీఖుతో ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి సైనిక సహాయం కోసం 91.70 కోట్ల [illegible]ను మంజూరు చేయవలసిందిగా అధ్యక్షుడు జాన్సన్ చేసిన అభ్యర్థనను శ్రీ రస్క్ బలపరిచారు.

బహిరంగ సంస్థ ఎన్నికైన డెమొక్రాట్ సభ్యుడు శ్రీ వేన్‌హేస్, భారత్, పాకిస్తాన్‌లతో సహా సైనిక సహాయం పొందదగిన దేశాల పట్టిక జాబితాను గురించి అంతకు ముందు ప్రస్తావించారు. ఒకరితో ఒకరు యుద్ధం చేసుకొనడానికి ఈ సహాయం బహుశా వంటిదని ఆయన ప్రస్తావించారు.

[illegible] శ్రీ రస్క్ సమాధానమిస్తూ, భారత పాకిస్తాన్‌లకు సైనిక సహాయాన్ని పునరుద్ధరించడంపై ఇంకా ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదని, ఈ సమస్యను శ్రద్ధగా పరిశీలించవలసివుందని చెప్పారు.

భారత ఉత్తర సరిహద్దులలో చైనా ప్రమాదం సమస్య ఒకటి [illegible], [illegible] కొన్ని సమస్యలు వున్నాయి, వాటిని గురించి బహిరంగంగా చర్చించరాదని ఆయన అన్నారు.

రెండు దేశాల మధ్య యుద్ధానికి మనం సహాయపడడం లేదని శ్రీ రస్క్ అన్నారు.

శ్రీ హేస్ : ఇదివరలో మనం యుద్ధానికి పెట్టబడి పెట్టాము. మన సైనిక సహాయాన్ని భారత్, పాకిస్తాన్‌లు పరస్పరం యుద్ధం చేసుకొనడానికి కాకుండా చైనాపై వినియోగించడానికి వాటిని ఎలాంటి హామీలను పొందాము?.

దీనికి శ్రీ రస్క్ సమాధానమిస్తూ, — తాష్కెంట్ ఒప్పందాన్ని, కాశ్మీర్‌పై భిన్నత. మండలి చర్యలను గురించి ప్రస్తావించారు. గతసంవత్సరం ఉభయపక్షాలకు కనువిప్పు కలిగించే అనుభవం కలిగిందని ఆయన అన్నారు. భారత ఉపఖండంలో జరిగిన సంఘటనలవల్ల అమెరికా ప్రయోజనాలకు దెబ్బతగిలిందని, రెండు దేశాలు ఈ విషయాన్ని పరిశీలించగలవని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

—:o:—

శాసనసభలో కోరంలేని సితి

నాలుగుమారు బెల్‌ను మ్రోగించవలసిన అవసరం

హైదరాబాద్, మార్చి 18 : రాష్ట్ర శాసనసభలోనున్న కార్మిక, రోడ్డు రవాణా పద్దులపై చర్చ జరుగుతున్న సమయంలో నాలుగుమార్లు కోరంబెల్‌ను మ్రోగించవలసి వచ్చింది. ఒకేరోజున ఇన్నిసార్లు కోరంబెల్‌ను ఇంతవరకు మోగించడం జరుగలేదు.

నిన్న ఉదయం 11 గంటలకు సభలో కోరం విషయాన్ని ఒక కాంగ్రెస్ సభ్యుడు సభాధ్యక్ష స్థానంలో ఉన్న సభాపతి శ్రీ వాసుదేవనాయక్ దృష్టికితేగా, కోరంబెల్‌ను మ్రోగించవలసినదని ఉపసభాపతి ఆదేశించారు. ఆ తర్వాత మరో మూడు సమయాలలోకూడ కోరంబెల్‌ను మ్రోగించారు.

శాసనసభలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన మొదటి రోజున ఒకమారు కోరంబెల్‌ను మ్రోగించారు. తర్వాత సాంఘిక సంక్షేమశాఖ పద్దులపై చర్చ జరిగిన రోజున రెండుసార్లు కోరంబెల్ మోగించారు. మూడవ దఫా కోరం లేని సమయంలో, శాసనసభను నిర్ణీతవేళకన్నా 25 నిముషాలు ముందుగా వాయిదా వేశారు.

శ్రీ రామకృష్ణ [illegible] వారి 131వ జయంతి [illegible] 9-2), 21వ తారీఖులలో విజయవాడలో [illegible] పడుతుంది. ఆంధ్రరాష్ట్ర [illegible] కృష్ణ [illegible] కి చెందిన శ్రీయుతులు [illegible] రాజు, [illegible] శ్రీయుతులు [illegible] ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 21 వ తేదీ శ్రీ రామకృష్ణ [illegible] వార్షికోత్సవం జరుగనుంది. గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహిస్తారు.

గుంటూరుజిల్లా ఆటల పోటీలు

గుంటూరు, మార్చి 18: గుంటూరు జిల్లా ఆటల పోటీలు ఈమధ్య ఇక్కడ జరిగాయి. ఆరు రోజు పోటీలకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. ఆటగాండ్రు సమర్పించిన గౌరవవందనాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి స్వీకరించారు.

బహుమతి ప్రదానోత్సవ సభకు నీటి పారుదలశాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీమతి లీలా త్రివాసాచారి బహుమతులను పంచిపెట్టారు. విద్యాశాఖాధికారి పదవీబాధ్యతలను నిర్వహిస్తున్న శ్రీమతి కె. ఎం. సుగుణ వందన సమర్పణ చేశారు.

ఆటల పోటీల ఫలితాలు మారుమీటర్ల పరుగుపందెం (పురుషులకు)(1) కె. వి.నారాయణస్వామి, (2) బి. వెంకటేశ్వర్లు (3) ఎస్. జీవన్‌కుమార్.

200 మీటర్లు (1) కె. వి. నారాయణస్వామి, (2) బి. వెంకటేశ్వర్లు,(3) ఎస్. జీవన్‌కుమార్.

800 మీటర్లు : (1) కె. హరగోపాల్, (2) జె. మరేంద్రబాబు, (3) యు. మురళీ మోహన్.

హైజంప్ (1) హెచ్. సోమయ్య, (2) పి. మోజెస్, (3) సి. వి. కోటేశ్వరరావు.

బ్రాడ్‌జంప్ : (1) కె. వి. నారాయణస్వామి, (2) బి. వెంకటేశ్వర్లు (3) యు. మురళీ మోహన్.

షాట్‌పుట్ : (1) జె. గంటయ్య, (2) కె. భద్రాచలం, (3) వి. బి. పుష్పయ్య.

జావెలిన్‌త్రో : (1) జె. గంటయ్య, (2) హెచ్. సోమయ్య, (3) జి. రామారావు.

డిస్కస్‌త్రో : (1) జె. గంటయ్య, (2) జె. భద్రాచలం, (3) వి. బి. పుష్పయ్య.

సి. ఎం. పి. స్కూలుజట్టు

100 మీటర్లు : (1) వై. శివనారాయణ, (2) ఎం. రబీయుద్దీన్, (3)జి. రాజశేఖర్.

అతిథులకు బింఖానా ఈవెంట్ (1) కలెక్టర్ జట్టు, (2) పోలీస్ సూపరింటెండెంట్‌జట్టు.

పాట్‌బ్రేకింగ్ : (1) బి. భాసింసాహెబ్, (2) వి. శ్రీనివాసాచారి, (3) శ్రీమతి జి.సుగుణ.

విజయనగరం టెన్నిసు డబుల్స్ ఫైనల్స్‌లో

మైసూరు జట్టు విజయం

విజయనగరం, మార్చి 18 : పిటీక్లబ్ ఆధ్వర్యంలో పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో మైసూరుకు చెందిన బి. ఎం. బాలసుబ్రహ్మణ్యం, పసంత్‌సాహెబ్‌లు కలసి సి. రామచంద్రరావు, బసిల్‌దాస్‌లను 6—3, 9—7 గేములతో వోడించారు.

పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో బి.ఎం. బాలసుబ్రహ్మణ్యం, పసంత్‌సాహెబ్‌పై 6—4 6—1 గేములతో గెలుపొందారు.

జూనియర్ సింగిల్స్ ఫైనల్స్‌లో టి. సత్యనారాయణ, పంకజమ్ 6—4, 6—0 గేములతో వోడించాడు.

పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్స్‌లో బి.ఎం. బాలసుబ్రహ్మణ్యం, సి. రామచంద్రరావును 6—0, 7—5 గేములతోను పసంత్ సాహెబ్, బి. కృష్ణన్‌ను 6—4, 6—2 గేములతోను వోడించారు.

పురుషుల డబుల్స్ సెమీఫైనల్స్‌లో ఎం.వి.టి. అప్పారావుపరవింపై బాలసుబ్రహ్మణ్యం, పసంత్‌సాహెబ్‌లుకలసి 6—0,11—9 గేములతో గెలిచారు. (స్వ.వి.)

కలకత్తా, మార్చి 18 : బర్వాన్‌జిల్లాలోని అసన్‌సోల్‌లో పరిస్థితి చెప్పుకోదగ్గంతగా మెరుగైనందువల్ల, సైన్యాన్ని ఆక్కడనుంచి ఉపసంహరించటం జరిగిందని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారి ఒకరు నిన్నరాత్రి పి.టి.ఐ. విలేఖరితో చెప్పారు.

హైద్రాబాదులోవారంరోజుల్లో ఓయ్యంవ్యాపారం నిలిపివేత

ప్రభుత్వానికి నోటీసుఇవ్వనున్నట్లు షన్ వ్యాపారుల సంఘాధ్యక్షుని ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18 : ఓయ్యం కొనుగోలు, అమ్మకం ధరలను ఏ ప్రాతిపదికపై నిర్ణయించారో తమకు వారంరోజులలో తెలియజేయకపోతే, తమ వ్యాపారాన్ని నిలిపివేస్తామని హైదరాబాదు చిల్లర వర్తకులు, షెడ్ యజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ రామారావుతో నిన్న యువకుడు తెలిపినట్లు, తమ వ్యాపారం నిలిపివేసే విషయాన్ని గురించి తెలుపుతూ ప్రభుత్వానికి నోటీసు యివ్వనున్నట్లు ఆయన చెప్పారు.

అటోర, వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఫిబ్రవరి 18 వ తేదీన విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించినప్పటికీ, ఆయనకంటి యింతవరకు సమాధానం ఏదీ రాలేదని, అందువల్ల ఈ విషయంపై ఆందోళన జరిపేందుకు ఒక కార్యవర్గ సంఘాన్ని ఏర్పాటు చేశారని కూడ ఆయన తెలిపారు.

పి. సి. సేన్‌కు బెంగాల్ కాంగ్రెస్ ఎం. పి. ల పూర్తి మద్దతు

న్యూఢిల్లీ, మార్చి 18 : పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌పట్ల తమపూర్తి విశ్వాసాన్ని వ్యక్తంచేస్తూ, రాష్ట్రంలో ఆహార ఆందోళనను ఎదుర్కొనడానికి ఆయనగైకొన్న చర్యలన్నింటినీ సమర్థిస్తూ, పశ్చిమబెంగాల్‌కు చెందిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు నిన్న సాయంత్రం ఒక తీర్మానం చేశారు.

దేశీయాంగమంత్రి శ్రీ నందా, ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రత్యేక అప్పీలు నంపై ఈ సమావేశానికి హాజరైనారు.

విద్యా విషయములు

హోమియోపతి కోర్సు పోస్టు ద్వారా చదివి, M.D.H. Diploma పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కూడ ఏర్పాటుచేయబడినది. వివరములకు వ్రాయండి: Hind Homeopathic College, (A. P.) Sonepat. (Pb.)

పండిత ఉ. గోపాలాచార్యులవారి
శ్రీ ఓషధామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేటు లిమిటెడ్
మదరాసు-17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వేటిక్ సర్వు శాఖ

చిట్ టెండరు నోటీసు

విశాఖపట్టణంజిల్లా, విజయనగరంతాలూకాలోనున్న చంపావతి నదిమీద డెంకాడవద్దనున్న అనకట్టకు మరమ్మత్తు పనికొరకు టెండర్లు తీసుకొను తేదీని, ఈ ఆఫీసు టెండరు నోటీసు నెంబరు 195 gl 1—2—66 నందు తెలియపరచినదానికి బదులు 11—4—66వ సా. 4 గంటల వరకు పొడిగించడమైనది.

టెండర్లు 11—4—66 తేదీ సా.5గంటల వరకు శ్రీ వాల్తేరు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారికే, వారి కార్యాలయములో టెండర్లు లేక వారి అనుమతిపొందినవారి సమక్షమున తెరవబడును.

టెండరు షెడ్యూలు తేది 9—4—1966 సా. 5 గం. వరకు ఆఫీసు పనివేళలందు లభించు ప్రతిదినము ఉ. 11గంటలమండి సా. 5 గంటల వరకు సరఫరా చేయబడును.

మిగిలిన పరతులన్నియు తూలఫీసువంటివి 195 gl/1—2—66 నందు ప్రకటించిన వాటి కెట్టిమార్పులేవీ లేవు.

జి. సుబ్బారావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
వాల్తేరు సర్కిల్, విశాఖపట్టణం.

సినిమా ఆస్తి వేలం

గుడివాడ సబార్డినేటు జడ్జిగారి కోర్టులో

O.S. 25/1963 E. P. 132/1964

ది ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్—డిక్రీహోల్డరు.
మరియు

1. కాజ వెంకట్రామయ్య
2. లింగం వెంకటకృష్ణయ్య
3. లింగం విమల

సా. గుడివాడ—జడ్జిమెంటు డెటర్సు

ఈ నెంబరులో 1, 3 ప్రతివాదులకు పాక్కుభుక్తములు కలిగినటువంటివి, యీ నెంబరున కాబడిన తనఖా డిక్రీలో చేరినటువంటివి యీ దిగువ వివరించిన ఆస్తిపై కోర్టువారివలన 11—4—66 తేది పగలు 11 గంటల లగాయతు బహిరంగముగా వేలం వేయబడును. కావలసినవారు నదరు వేలంలో పాడుకోవచ్చును.

వివరం :—కృష్ణా డి. గుడివాడ సబ్ రి. యిలాకా, గుడివాడ మునిసిపాలిటీలో నెం. 16/165, 16/165ఎ నంబరుగల 4365 చ. గ. స్థలమున్నూ, ఇందులో కట్టబడిన అన్ని బిల్డింగులు, యిళ్ళు, సినిమాహాలు, అందుకు సంబంధించిన కట్టడములు, ఎలెక్ట్రిక్ పరికరములు, నీళ్ళ పంపులు, సినిమా ప్రొజెక్టరు, కుర్చీలు, బల్లలు వగైరా శరత్ టాకీస్ అని పిలువబడే సినిమాఆస్తి, అందుకునంబంధించిన యావత్తు సామాన్లు.

వదరాస్తికి హద్దులు :

తూర్పు:—మల్లంపల్లి రామలింగశాస్త్రి గారి కాంపౌండుగోడ, వారి యిళ్ళు.

దక్షిణం:—కామారి సూర్యనారాయణ, తుర్లపాటి బలరామశర్మగార్ల యిళ్ళు, స్థలం.

పడమర:—శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం, కోట్లు.

ఉత్తరం:—పల్లిక్కుబస్సు రోడ్డు.

మ్యునిసిపల్ పన్ను రు. 980—51
Assessment No 11408, 11410

ఇ. సి. దాఖలా లోబడవలసిన అన్యాక్రాంతములు యేమీన్నీ లేవు.

డిక్రీహోల్డరు కిమ్మతు : రు. 3,00,000.
కోర్టువారి కిమ్మతు : రు. 5,00,000

పుచ్చా లక్ష్మీనరసింహారావు,
బి. ఏ., బి. ఎల్.
డిక్రీహోల్డరు తరపు వకీలు.

మరణము

సహకార సంస్థలరిజిస్ట్రార్ డిప్యూటీరిజిస్ట్రారు శ్రీ దాసరి సుందరం పుట్టినరోజు ఫిబ్రవరి 8-2-66 దివంగతులైనారు. వీరి వయస్సు 62 సంవత్సరములు. వీరికి భార్య, 8గురు కుమార్తెలు, 6గురు కుమారులు గలరు.

వ్యాపారము

పెరిటిన్ గుడ్డలు మిక్కిలి తగ్గింపు ధరలకు లభించును. పాంటుగుడ్డ రు. 13. షర్టుగుడ్డ రు. 16. రెండు కలసి రు. 25. ఈ రెంటికి అర్హులైనవారికి ఒక అండర్వేర్ వర్సు ఉచితం. పోస్టేజి రు. 2. అదనం. ఇతర వివరములకు: Adarsh Traders, 820, Khaiur Road, Joshi Road Delhi-5 కు వ్రాయుగోరదమైనది.

జమ్మలమడుగు పంచాయితీ

ఇండరు నోటీసు

జమ్మలమడుగు పంచాయితి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే 25—3—66 తేది ఉదయము 10 గంటలనుండి పాయంత్రం 5 గంటల వరకు ముద్దనూరు రోడ్డులో మురికికాలువ కట్టుటకు టెండర్లు తీసుకోబడును. ఎస్టిమేటు మొత్తము రు. 10,000 ఇ. కట్టవలసిన ధరావత్తు మొత్తం రు. 500లు మిగతా వివరములు ఈ ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకోవచ్చును.

(సం) పి ఈశ్వరయ్య,
కార్యనిర్వహణాధికారి
జమ్మలమడుగు

16.—3—66
గ్రామపంచాయితి ఆఫీసు,

నెల్లూరు మునిసిపాలిటీ,

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు నిర్ణీత టెండరు పారములలో ఈ క్రింది సంతకపుదారునికి మునిసిపల్ ఆఫీసునందు పీలువేసిన టెండర్లను 29—3—66 తేది సా. 4.00 గంటల వరకు అందుకొనబడును. అదేదినము ఆ సమయములో హాజరైయుండు టెండర్లవారి ఎదుట సా. 4—15గంటలకు టెండర్లు తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లకై రు. 25 మునిసిపల్ ట్రెజరీలో 25—3—66 తేదీన లేక అంతకుముందుగా చెల్లించి పదరు డాక్యుమెంట్లు మునిసిపల్ ఇంజనీరువారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు దరఖాస్తు 29—3—66 తేదీలోగా మునిసిపల్ ఇంజనీర్ చెల్లించి పొందిన చలాన టెండరుకు జతపరచి పంపవలెను. టెండర్లు పెట్టదలచినవారు టెండరు షెడ్యూళ్లు కొనుక్కుని రు.1,00,000 (ఒకలక్షరూపాయలకు [illegible] ఫీటు దాఖలు చేయవలెను.

పనిపేరు: 1. కోటమిట్ట మురికివాడల్లో రోడ్స్ స్కీముక్రింద 175 ఇండ్లు కట్టుట ఎస్టిమేటు మొత్తం ... రు. 3,60,500 టెండరు డిపాజిట్టు ... రు. 18,025

ఎస్. ఎమ్ మూర్తుజా,
మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్, నెల్లూరు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 18

Applications are invited for undermentioned posts. Age as on 1.1.66 must be within the prescribed age limits but is relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number

స్వాతంత్ర్య చరిత్ర రచనలో లోపాలు

శాసనసభలో వావిలాల నిశిత విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 17 : విశాఖపట్నంలో కళాశాలల సంఖ్య ఇంకా పెరగాలని శ్రీ చోడి మల్లికార్జునుడు విన్న సాంఘిక సంక్షేమశాఖపై చర్చలో తన తమస్యాసాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర శాసన సభలో చెప్పారు. ఎనభావతి శ్రీ వాసుదేవ కృష్ణాజీనాయక్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.

శ్రీ ఎన్. మోహనరావు (కమ్యూ.) అంటరానితనం బాధ ఎంత ఉన్నదో స్వానుభవంతో మంత్రికి బాగా తెలుసునని, హరిజనులకు ఇళ్లస్థలాలు సాగుచేసిన భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు.

శ్రీ కట్టుల కాంతయ్య (కాం) హరిజన మహిళ గృహాలకు తగు ద్రవ్యాన్ని కేటాయించాలని కోరారు. ఇళ్లస్థలాలు ఇవ్వాలన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ఆంధ్రలో స్వతంత్రోద్యమ చరిత్రను తయారు చేసినవారు ఉద్యమంతో సంబంధంలేనివారనీ, అందువల్ల త్యాగమహిమ వారికి తెలియదనీ, ఆ పుస్తకాలు ఎక్కడ దొరుకుతాయో దాని ధర ఎంతో తెలియదనీ అన్నారు. ధర నిర్ణయించి ప్రభుత్వ పుస్తకాలు అమ్మేచోట అట్టే పెట్టాలన్నారు.

హైదరాబాద్ గూర్చి వ్రాసే చరిత్ర కలుగ్రంగా ఉండాలని కోరారు. వ్యవసాయ మంత్రిగా పాల్గొన్నవారి పేర్లు చరిత్ర 5000 మించకుండా వెయ్యాలని అనుకున్నట్లు తెలిపిండనీ, త్యాగం చేసినవారి బొమ్మలు పస్తావనీ, చరిత్ర వ్రాస్తారనిపేసే ఉపాధ్యాయుడనీ, ఇందుకేషనింగ్ పెట్టడం అవమానకరమన్నారు.

"పల్నాటివీరుడు కన్నీరంటి పాచమయిను కాల్చినప్పుడు, శాంతి నెలకొల్పబడింది" అని స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో వ్రాయడం విచారకరమని, చరిత్రను సృష్టించినవారిగూర్చి చరిత్ర వ్రాసేవారికి ఒక్కొక్కప్పుడు గొప్ప అక్షరాలు తిట్టకపోవచ్చనీ తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్ర సరిగా వ్రాయకపోతే ప్రభుత్వాన్నీ, వ్రాసేవారిని తిట్టక తప్పదన్నారు. హరిజనులకు ఇళ్లస్థలం ఇవ్వకపోతే మావిగానీ వారి శ్మశానాలు ఆక్రమించకుండా అంటే బాలునని హెచ్చరించారు. గిరిజనుల ఆర్థిక సహాయ సంస్థ వారికి సరిగా ఉపయోగపడ లేదనీ, మన్య ప్రాంత అభివృద్ధి మందగించి పోయాయనీ చేయాలని కోరారు.

శ్రీ ఎ. మహేంద్రనాథ్ (కాం) ప్రభుత్వ [illegible] పరిజనులు ముందు మీకు వచ్చారో పరిశీలించాలన్నారు.

శ్రీ కె. బాబూ రావు (కమ్యూ.) గిరిజనులకు బలవంతంగా అప్పులు ఇచ్చి వారినుంచి విచ్ఛిద్రంగా పని చేయిస్తున్నారనీ, వారు ఇచ్చే పనులకు వ్యాయామైన ధరను నిర్ణయించాలని తెలిపారు.

శ్రీ కొత్తపల్లి నరసయ్య (కాం) శ్రీకాకుళం, విశాఖజిల్లాలకు కలిపి హరిజనాభివృద్ధి మంత్రిని నియమించాలని అర్థించారు. శ్రీకాకుళం జిల్లాలో అంటరాతనం కరుడుగట్టి ఉన్నదనీ, జీతాలిచ్చిలో హరిజనులు ఈనాడైనా సడలింపులేదని, ఈ పరిస్థితులు విచారించాలని తెలిపారు.

శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు (కాం) గిరిజనులకు ఇళ్లస్థలాలు ఇప్పించాలని అన్నారు. పల్లెకు అయిదు ఎకరాల కిట్టిస్తామనటం తృప్తికరం కాదని తెలిపారు. 64—65లో సహాయం చేసిన 41 గిరిజన హాస్టల్స్‌కుతర్వాత ఏడు ఆంధ్రలో సహాయం అవుచేశారనీ, తెలంగాణకు ఇచ్చి ఆంధ్రలో ఆపుచేయడం పక్షపాతం అనవలసి వస్తుందనీ అన్నారు. ఎరుకుల, యానాదికులాలను దొంగకులాలనడం ప్రజాస్వామ్యంకాదనీ, విముక్త జాతుల జాబితాలోనుంచి వీరిని తీసివేయాలన్నారు.

శ్రీ కొండూరు మారారెడ్డి (స్వతంత్ర పార్టీ) ఈ శాఖ పద్దు ఖర్చు ఎన్నికలముందు చేసినదిగా ఉన్నదికాని నిర్మాణాత్మక వ్యయముగా లేదని తెలిపారు. జెన్తవాళ్లకు విద్యాసౌకర్యాలు కలుగజేయాలని సూచించారు.

శ్రీ ముద్రగడ వీరరాఘవరావు (ఎన్.డి.) ఈ శాఖకు కేటాయించిన నాలుగోకోట్ల రూపాయలు చాలనీ, కనీసం 20 కోట్లు అయినా ఏటా కేటాయించాలనీ కోరారు.



వ్యోమ నౌక జెమిని- 8 వమూనా.



అంతరిక్షంలో వ్యోమ నౌకలకు లంకె కుదర్చడానికి జరిగిన ప్రయత్నం చూపే చిత్రం.

వరంగల్‌లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకం

ప్రభుత్వం పక్షపాత వైఖరి అవలంబించినట్లు శాసన సభలో ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 16 : వరంగల్ సెషన్స్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకంలో ప్రభుత్వం పక్షపాతవైఖరి వహించిందని నేడు ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర శాసన సభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

వరంగల్ కలెక్టరు, సెషన్స్ జడ్జి పంపిన జాబితా నుండి యీ పద కి అభ్యర్థిని ఎన్నుకొనటం జరిగిందని న్యాయ శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వివరించారు.

కలెక్టరు పంపిన జాబితాలో లేని వ్యక్తిని యీ పదవిలో నియోగించటం జరిగిన మాట యదార్థమే అని శ్రీయుతులు లెన్నేటి విశ్వనాథం, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ఎన్. మోహనరావు ప్రభృతులు, అది యదార్థం కాదని మంత్రి చెప్పారు.

అను ంధ ప్రశ్నలకు మంత్రి జవాబు చెబుతూ ముగ్గురు పేర్లు గల ఒక జాబితాను కలెక్టరు పంపారని మంత్రి తెలియ జేశారనీ ముగ్గురిలో ఒకరు తమ పేరును జాబితాలో చేర్చ నికి అంగీకరించలేదు.

అటుతరువాత వరంగల్ సెషన్స్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌నేగాక, ప్రభుత్వ న్యాయవాదిని కూడ నియమించాలని ప్రభుత్వం భావించింది. జాబితా యిక మిగిలినది రెండే పేర్లు గాబట్టి మరికొన్ని పేర్లను సిఫార్సు చేయమని కలెక్టరును కోరటం జరిగింది. అటుతరువాత మరో ఆరుగురు పేర్లతో కలెక్టరు మరొక జాబితాను పంపారు అని మంత్రి తెలియ జేశారు.

అయితే ఇప్పుడు నియమించిన పబ్లిక్ ప్రాసిక్యూటరు, ప్రభుత్వ న్యాయవాది కలెక్టరు సమర్పించిన మొదటి జాబితాలో ఉన్నారా, లేక రెండవ జాబితాలో ఉన్నారా అని సభ్యులు ప్రశ్నించారు. ఒక వ్యక్తిని మొదటి జాబితాలో నుండి, మరొక వ్యక్తిని రెండవ జాబితాలో నుండి నియమించటం జరిగిందని మంత్రి చెప్పారు.

ప్రభుత్వ న్యాయవాదిగా నియమింపబడిన వ్యక్తి 23 సంవత్సరాల అనుభవం ఉన్నదనీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమింపబడిన వ్యక్తి యునకుకైనప్పటికీ బాగా పైకి వస్తున్న న్యాయవాది అనీ ఆయనకు 7 సంవత్సరాల అనుభవ ఉన్నదనీ మంత్రి వివరించారు.

కనీసం 10 సంవత్సరాలు అనుభవం ఉన్న వ్యక్తి అయినా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమింపబడి ఉంటే బాగుండునని సభ్యులు పేర్కొనగా, యీ విషయంలో యిప్పుడు నిర్ణయించిన వ్యక్తి మంచి అనుభవశాలి అనీ సమర్థవంతమైన వ్యక్తి అనీ మంత్రి తెలియజేశారు. ఏడు సంవత్సరాల అనుభవంలోనే ఆయన రాబడినన్నుకట్టవలసినంతగా ఆదాయం సంపాదించి పెట్టినందుకు ప్రభుత్వం ఆయనకు సన్మానం చేయవలసినదని సభ్యులు పేర్కొన్నారు.

జాబితాలో చేర్చవలసిందని ఏవైనా పేర్లు కలెక్టరుకు సూచించబడినవా అని అడుగగా లేదని మంత్రి జవాబు చెప్పారు.

మొదటి జాబితా అందిన తరువాతనే రంగల్ సెషన్స్ కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్, ప్రభుత్వ న్యాయ వా దు ల పదవులు విడదీయబడినవా లేదా అని శ్రీ టి. కె. ఆర్. శ్మ అడిగారు.

మంత్రి తాము మొదటేచెప్పిన విషయాలు వివరించి, ఆ సమయంలోనే కోర్టులో ఉన్న పని రద్దీ కారణంగా రెండు పదవులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించిందని అన్నారు.

ఈ విధంగానే ఖమ్మం, క రీంనగర్‌లలో కూడా రెండ పదవులు వేరు చేయబడినవని అన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన వ్యక్తి వరంగల్ జిల్లా పరిషత్ అధ్యక్షుని బంధువు అవునా? కాదా? అని శ్రీ వందేమాతరం రామచంద్రరావు అడిగారు.

"ముఖ్యమంత్రిగారు చేసిన పనినిమంత్రి గారు నర్దా పుచ్చడానికి సిద్ధమౌతున్నట్లున్నారు" అని ఆయన అన్నారు.

తమకు యీ విషయం తెలియదనీ, కాని యీ నియామకంలో ఎక్కడా లోపం లేదని తాము ఖచ్చితంగా చెప్పగలమనీ మంత్రి శ్రీ నరసింహారావు అన్నారు.

సెకూటూరే దుస్సాహసం

ఐవరీకోసు హెచ్చరిక

అబిడ్‌జాన్, మార్చి 17 : ఘనాలోని కొత్త సైనిక ప్రభుత్వంపై దాడి జరపడం కోసం ఐవరీకోస్టుగుండా సేనలను పంపే "దుస్సాహసకృత్యానికి" దిగవలదని ఐవరీ కోస్టు అధ్యక్షుడు హౌఫాయెట్‌బోయిగ్నీ విన్నగినీ అధ్యక్షుడు సెకూటూరేను హెచ్చరించారు.

అధ్యక్షుడు బోయిగ్నీ పార్లమెంటులో మాట్లాడుతూ, ఐవరీకోస్టు ప్రజలు శాంతి కాముకులున్న విషయం గినీ ప్రజలకు, అధ్యక్షునికి తెలుసునని, అందువేత అనుమానాస్పదమైన చర్యలకు తాము ఆమోదించబోమనిచెప్పారు.

"మా భూభాగంగుండా గినీ సేనల తరలింపును శాయశక్తులా వ్యతిరేకిస్తాము" అని ఆయన చెప్పారు.

ఐవరీకోస్టులో ఒకవైపున గిని, మరొకవైపు ఘనా ఉన్నాయి.

సాయుధ దళాలను, వలంటీర్లను ఘనా పంపడానికి తాను నిశ్చయించుకున్నానని గినీ అధ్యక్షుడు సెకూటూరే ఈ మధ్య ప్రకటించారు. గినీ సేనలు ఘనాకు దగ్గర దారిలో వెళ్లాలంటే ఐవరీకోస్టు భూభాగంలోనుంచే వెళ్లవలసి ఉంది.

—:o:—

విజయవాడ, మార్చి 18 : విజయవాడ 1వ టవునులో పోలీసు స్టేషన్‌పద్ద 20 వ తేదీనుండి పాలిక్రిడు కేంద్రం ప్రారంభిమవుతుంది. రెండురోజుల ముందుగా అక్కడ పాలకార్డులు లభించగలవని విజయవాడ పాలసన్నలు ఏకత ప్రత్యేకాధికారి ప్రకటిస్తున్నారు.

పశుగణాభివృద్ధి పరిశీలనా రైతు బృందం

బొంబాయి, పూనా ప్రాంతాల పర్యటన

విజయవాడ, మార్చి 17: పశుసంరక్షణ పాలు, వెన్న ఉత్పత్తి మొదలగు విషయాలలో లభనికరంగా జరిగిన అభివృద్ధిని పరిశీలించేందుకు యిక్కడనుండి 30 మంది సభ్యులు గల ఒక రైతుబృందం పూనా, బొంబాయి, అహ్మదాబాద్, అరేకాలని మొదలగు ప్రాంతాలు పర్యటించటానికి బయలుదేరారు.

పశుసంరక్షణ శాఖలోని సాంద్ర పశుగణాభివృద్ధి బ్లాకు విజయవాడ వారు ఏర్పాటు చేసిన యీ పర్యటన బృందం 15 వ తారీఖున బయలుదేరుతారు. వారు మరల 21 వ తారీఖున స్వగ్రామం చేరుకుంటారు. ఈ విషయాలను విజయవాడ సాంద్ర పశుగణాభివృద్ధి బ్లాకు డెయిరీ విస్తరణాధికారి తెలియజేశారు.

తూర్పుపాకిస్తాన్‌లో అల్లర్లు : ఒకనిమృతి

బ్రాహ్మణబారియాకు అదనపు పోలీసు దళాల తరలింపు : భైరవబజార్‌లో ప్రదర్శనలు

ఢాకా, మార్చి 18 : ఇక్కడకు 50 మైళ్ల దూరంలో ఉన్న బ్రాహ్మణబారియా గ్రామానికి నిన్న అదనపు పోలీసుబలాలను తరలించారు.

బ్రాహ్మణబారియాలో మొన్న జరిగిన దొమ్మిని పురస్కరించుకుని ప్రభుత్వం ఈ చర్యను తీసుకున్నది. మొన్నటి దొమ్మిలో ఒక విద్యార్థి మరణించాడు. ఏడుగురు గాయపడ్డారు.

అయిదుగురుకంటే ఎక్కువమంది సమావేశం కావడాన్ని అధికారులు నిషేధించారు.

బ్రాహ్మణబారియాకు పదిమైళ్ల దూరములో ఉన్న భైరవ బజారులో స్థానిక కోర్టు అధికారి గృహంపై 700 మంది విద్యార్థులు దాడిచేసినప్పుడు పోలీసులు కాల్పులు జరిపినందుకు నిరసనగా నిన్న ప్రదర్శనలు జరిగాయి.

పోలీసు కాల్పులలో గాయపడిన ఒక బాలుని పరిస్థితి విషమంగా ఉంది.

పచ్చేనెల మొదటివారం ఇందిర, విల్సన్ సమావేశం

లండన్, మార్చి 17 : వచ్చేనెల మొదటి వారంలో అమెరికానుంచి తిరిగివస్తూ శ్రీమతి ఇందిరాగాంధి లండన్‌లో బ్రిటిష్ ప్రధాని విల్సన్‌ను కలుసుకొనవచ్చునని అభిజ్ఞవర్గాల వారు ఇ తెలియజేశారు.

అమెరికా పర్యటననుంచి తిరిగివస్తూ, శ్రీమతి ఇందిరాగాంధి లండన్‌లో ఆగడానికి కల అవకాశాలను గురించి బ్రిటిష్ ప్రభుత్వం శ్రీమతి ఇందిరాగాంధితో సంప్రతిస్తున్నట్టు కామన్వెల్త్ సంబంధాల కార్యాలయం ప్రతినిధి చెప్పారు.

మలేసియాలకి ఆంధ్ర షా ప్రచారం

విద్యావేత్తను పంపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18 : మలేసియాలో ఆంధ్రభాష, సాహిత్య ప్రచారం నిమిత్తం ఒక విద్యావేత్తను పంపడానికి ప్రభుత్వం అంగీకరించిందని నిన్న శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సాంస్కృతిక వ్యవహారాలశాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు చెప్పారు. మలేసియా, సింగపూర్‌లకు చెందిన ఆంధ్రసంఘం అభ్యర్థనపై ప్రభుత్వం యీ నిర్ణయానికి వచ్చింది.

శ్రీ వావిలాల అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, మలేసియాలో యీ విద్యావేత్త ఒక నెలరోజులపాటు ఉంటారని చెప్పారు.

ఆంధ్రులు ఎక్కువగావున్న వివిధ దేశాలకు ఒక సాంస్కృతిక ప్రతినిధివర్గాన్ని ప్రభుత్వం పంపిస్తుందా అని శ్రీ శెట్టి, శ్రీ వావిలాల ప్రశ్నించారు.

వస్తుత విదేశమారకద్రవ్యం కొరత దృష్ట్యా యీ ప్రతిపాదనను అమలుచేయడం సాధ్యంకాదని మంత్రి బదులు చెప్పారు.

పారిశ్రామిక, వ్యవసాయ ప్రగతికి తోడ్పడని ప్రభుత్వ విధానాలు

లోకసభలో స్వతంత్రపార్టీ నాయకుడు రంగా విమర్శ: ఆహారమండలాలనురద్దుచేయాలనిసూచన

న్యూఢిల్లీ, మార్చి 17 : నిన్న లోకసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంలో ప్రభుత్వ ఆర్థిక విధానాలపై స్వతంత్రపార్టీ వర్గంనాయకుడు ఆచార్యరంగా, ఎస్ ఎస్ పీ నేత నాథ్ లోహియాలు తీవ్రంగా విమర్శించారు.

ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ప్రభుత్వ విధానాలను గట్టిగా సమర్థించారు.

ఆచార్యరంగా మాట్లాడుతూ, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు పురోగతిలేక నిశ్చలంగా వున్నవనీ, నిరుద్యోగం ప్రబలుతున్నదనీ, దేశ, విదేశ ఋణభారం పెరిగిపోతున్నదనీ, అవినీతి కూడా ప్రోత్సహింపబడుతున్నదనీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆహారమండలాలు రద్దుచేయాలని ఆయన కోరారు.

డాక్టర్ లోహియా ప్రభుత్వ ఆర్థిక విధానాలను విమర్శిస్తూ, నేడు దేశాన్ని "దివాలా తీసిన యాచకదేశంగా" వర్ణించవచ్చునన్నారు.

ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ భగత్ చర్చసందర్భంలో జోక్యం చేసుకుంటూ, బడ్జెట్ ప్రతిపాదనలను గట్టిగా సమర్థించారు. ప్రభుత్వం ప్రకటించిన విధానాల మంచి చెడ్డలు కొనే ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

సత్వర ఆర్థిక ప్రగతిసాధన, అసమానత్వాల తొలగింపు ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలనీ, అయితే అసమానతలు తొలగించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆర్థికవిధానంతోనే కొలవరాదని ఆయన అన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వ విధానం ఫలితాలను అందనా వేసేటప్పుడు సాంఘిక భద్రతా ప్రయోజనాలదృష్ట్యా పన్నుల ఆదాయాల పంపిణీ, ప్రభుత్వరంగం విస్తరణను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన చెప్పారు.

అంతకుముందు చర్చసందర్భంలో శ్రీ ఎం. జి. వెంకటాచార్ (కాం) మాట్లాడుతూ, నాల్గవ ప్రణాళిక సేలంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించవలసిన ఆవశ్యకతను గురించి పేర్కొన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెర్జీ (ఇండిపెండెంట్) మాట్లాడుతూ, అసమానత నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన సహాయానికి ఆయన హర్షం తెలుపుతూ, అయితే పెరుగుతున్న ధరలదృష్ట్యా ఇది సరిపో దన్నారు.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి (కాం) మాట్లాడుతూ, పట్టణాలలో అన్నులపై పరిమితి విధించా లన్నారు.

శ్రీ అమర్‌నాథ్ విద్యాలంకార్ (కాం) మాట్లాడుతూ, ప్రతిపక్షంవారు నిర్మాణాత్మకమైన విమర్శలు చేయడం లేదనీ, ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసాన్ని ధ్వంసం చేయడానికి మాత్రమే యత్నిస్తున్నారనీ అన్నారు.

కాంగ్రెస్ అనుసంధానగ్గ మార్గం ఒకే ఒకటి కలదని, అది ప్రజాస్వామ్య సోషలిజం అని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. ఎస్. చటర్జీ (కాం) మాట్లాడుతూ, నేడు దేశం ఎదుర్కొంటున్న పెక్కు సమస్యల పరిష్కారానికి వికేంద్రీకరణ అవసరమని అన్నారు.

శ్రీ ఎల్. డి. కొటోకి (కాం) మాట్లాడుతూ, ఆస్సాం, నీపా, మణిపూర్‌ల ప్రత్యేక సమస్యల పరిష్కారానికి కేంద్రం పెద్దఎత్తున సహాయం అందజేయా లన్నారు.

శ్రీ ఎల్. ఎస్. భంజదేవ్ (కాం) మాట్లాడుతూ, ఒరిస్సాలో మరొక ఉక్కుకర్మాగారం నెలకొల్పేందుకు విస్తృత అవకాశాలు కలవని చెప్పారు.

శ్రీ బి. పి. మవుర్య (రిపబ్లిక్) మాట్లాడుతూ, చర్మపరిశ్రమను బాగా అభివృద్ధిచేస్తే దానివల్ల పంచి విదేశీమారకద్రవ్యం లభ్యం కాగల దన్నారు.

ప్రజల మన్నికసరాలపట్ల నిర్లక్ష్యం వహించితే త్వరలోనే దేశ వ్యాపితంగా విప్లవం నెలకొనగలదని ఆయన హెచ్చరించారు.

శ్రీ సి. దాస్ (కాం) మాట్లాడుతూ, పారిశ్రమల సంక్షేమానికై ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు.

రాజ్యసభలో విమర్శ

బడ్జెట్ ప్రతిపాదనలపై నిన్న రాజ్యసభలో కూడా స్వతంత్రపార్టీ, ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

స్వతంత్రపార్టీ ప్రతినిధి శ్రీ దయాభాయ్ పటేల్ చర్చను ప్రారంభిస్తూ, అక్కడక్కడ కొన్ని మినహాయింపులు చేసినంమాత్రాన కంపెనీల రంగంలో విశ్వాసం నెలకొనదనీ, పన్నులు బాగా లగ్గించాలని అన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ శ్రీ మకల్‌బివారీలాల్ మాట్లాడుతూ, ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రతిపాదనల ద్వారా సంతృప్తిపెట్టబడిన తగ్గించడంలో విఫలులైనా రన్నారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ కె. కె. షా, శ్రీ టి. చంగల్వరాయన్, శ్రీ సురుదేవ్‌గుప్తాలు బడ్జెట్ ప్రతిపాదనలకు హర్షం తెలుపుతూనే, దేశప్రజలను పెంపొందించడానికి ఇవి తోడ్పడగల వన్నారు.

కొత్తసంస్థలు వృద్ధిచెందడానికి వీలుగా కంపెనీల ఆదాయంపై పరిశీలన సర్‌ఛార్జీని తగ్గించాలని మాత్రం శ్రీ షా కోరారు.

లఘుపరిశ్రమలకు స్టేట్ బ్యాంకు అప్పులు

వడ్డీరేటు తగ్గింపునకుగల అవకాశం పరిశీలిస్తామని శచీంద్రచౌధురి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 16: లఘుపరిశ్రమలకు స్టేట్ బ్యాంకు యిచ్చిన అప్పుల వడ్డీరేటు తగ్గించే అవకాశం ఉన్నదేమో తాము పరిశీలించగలమని, ఆర్థికమంత్రి శ్రీ శచీంద్రచౌధురి నేడు రాజ్యసభలో చెప్పారు.

[illegible] శ్రీ వి. కె. గుజ్రాల్ అడ్డుపడుట కేంద్ర [illegible] లఘు పరిశ్రమ [illegible] ఆర్థిక [illegible] ప్రత్యేక [illegible]

"వాడటానికి సిద్ధముగా నున్నది"
కేశవర్ధిని
కెమికల్స్‌డ్ హెర్బల్ ఆయిల్
కొనండి.

అన్ని స్టోర్లలో లభించును.
కేశవర్ధిని ప్రొడక్ట్స్
కు దా సు-14.

"బ్లీడింగ్ మద్రాస్"
ఎగుమతిదార్ల, మాస్టర్ వీవర్ల, వీవర్ల సమావేశం
పై సమావేశము 19 మార్చి 66 తేది శనివారము మ. 2—30 గంటలకు
'అబ్రెట్ బరీ' మౌంట్ రోడ్, మద్రాసు నందు జరుపబడును.
శ్రీ ఎమ్. ఎస్. ఏ. మజీద్, బి. ఏ.,
ప్రెసిడెంట్, నేషనల్ చేంబర్ ఆఫ్ కామర్స్, మద్రాసువారు అధ్యక్షత వహించెదరు.
శ్రీ ఎస్. ఆర్. పి పొన్నుస్వామి చెట్టియార్, ఎం. ఎ.,
వైస్ ప్రెసిడెంట్, పదరస్ ఇండియా మిల్ వోర్స్ అసోసియేషన్
కోయంబత్తూరువారు సమావేశమును ప్రారంభింతురు.
శ్రీ ఎం. సోమప్ప,
ప్రెసిడెంట్, ఆల్ ఇండియా హాండిలూమ్ ప్రింట్స్ మార్కెటింగ్
కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
శ్రీమతి టి. ఎస్. అనంతనాయకి, ఎం.ఎల్.సి.
తదితరులు ఉపన్యసింతురు.
అందరు విచ్చేయ ప్రార్థితులు
— సమావేశ ఆహ్వాన సంఘము

మద్రాస్ టెలిఫోన్స్ ప్రకటన
మద్రాసు మరియు బెంగుళూరు మధ్య
19 3 66 తేది సా. 5-30 నుండి
చందాదారులచే సరాసరి ట్రంక్ డయలింగ్ సర్వీస్ ప్రారంభిస్తాము
డియల్ చేయు విధానము :
బెంగుళూరు టెలిఫోన్ చందాదారులిలో సంప్రదించగోరువారు మొదట '0812' డియల్‌చేసి, అటుపైన అతని బెంగుళూరు నెంబరు డియల్ చేయవలెను.
ప్రత్యేక విశేషములు :
ఉదయము 8 గంటలు మరియు సాయంత్రము 7 గంటల మధ్య బెంగుళూరులో ఏలువు అందుకొన్న తరువాత ప్రతి ఆరు సెకెండ్లకుమ్మ, రాత్రులందు రాత్రి 7 గంటలనుండి ఉదయము 8 గంటలవరకు ప్రతి 12 సెకెండ్లకుమ్మ 0—15 పైసలు వంతున చార్జీ చేయబడును. ఆదివారములు మరియు టెలిగ్రామ్ సెలవు దినములలో, దినమంతా తగ్గింపు రేట్లలోనే ఏలువులకు చార్జీ చేయబడును.
ఈ ట్రంక్ కాల్స్‌కు కాలపరిమితి లేదు.
ఈ ట్రంక్ కాల్స్ రిజిస్టరు చేసికొనబడి, స్థానిక ఏలువుల బిల్లులోనూ చేర్చి పంపబడును.
ముఖ్య గమనిక :
ఏలువులను గమనించుకొనుటకు వీలు ఉండదు, మరియు ఏలువులకు కాలపరిమితిమున్ను లేదు.
హెచ్చరిక శబ్దము 'పిప్—పిప్' (గడువుద టిపి హెచ్చరిక పంపేలము) ఉండదు.
మాంబలం, పెయింట్ షామ్‌పూవుంట్, క్రోంపేట, అవడి, అంబత్తూరు, పూనమల్లి, రెడ్‌హిల్స్‌కు చెందిన టెలిఫోన్ చందాదారులకు ఎస్.టి.టి. సౌకర్యము లేదు. వారు ప్రస్తుతము అనుసరించు విధానమునే ఇకముందుకూడా అనుసరించవలెను. ఇతర చందాదారులుకూడా పాత పద్ధతినే అనుసరించగోరిన, అలాగే చేసుకొనవచ్చును.
DA—65/677.

STERLING-SF-470



ఆల్ఫా
వాటినన్నిటిని
ప్రకాశింప చేయును
ఆల్ఫా పేటిని ప్రకాశింపచేయటం చేస్తుంది. ఈ కమూషా అంతా కాంతిపుంజంలోనే తేలింది. ఇది పరిశుద్ధమైన కాంతిపుంజాన్ని ఇస్తుంది. దీని ప్రకాశవంతమైన వేడి, మూడు రకాలుగా పనిచేసే స్విచ్...మిమ్మల్ని ఆల్ఫాని కొనడానికి ప్రోత్సహిస్తాయి.
200, 300, 700 రేంజులో దొరుకుతుంది
ఇది ఉ ఇ ఇ ఏ నిర్మాణం.
alfa
ఒక జీప్ వస్తువు
జీప్ ఫ్లాష్‌లైట్ లిమిటెడ్,
28, పోర్ రోడ్,
అంబాసాముద్రం.

Printed and published for Nageswara Rao Estates Private Ltd. by S. Radha Krishnai at The Andhra Patrika Press Gandhinagar Vijayawada Editor: S. Ambika Prasad phone Vijayawada 2667 2660.